



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 11 ఏప్రిల్ 2025 18 పేజీలు




# చిన్ననాటి సరదాలేవి? ఆటలేవి?

- స్మార్ట్ ఫోన్‌తో బాల్యం బందీ
- స్మార్ట్‌పోన్ల వాడకం అలవాటు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- కనుమరుగవుతున్న ఆటలు
- ఫోన్లు వద్దంటే గోల గోల

సూర్యముస్తాబాద్

ఆటలు, సరదాలు.. బాల్యం అదో అనుభూతి.. జీవితంలో వెనక్కి వెళ్ళి చూసుకుంటే ఎన్నో అనుభూతులు.. అవన్నీ ఒకప్పుడు.. ఇప్పుడు అవేం కనిపించడం లేదు. ఆటలంటే స్మార్ట్ ఫోన్లలో గేమ్స్ మాత్రమే. ఒకప్పుడు ఒంటినిండా చెమట పట్టి, ఆరోగ్యం వచ్చేది. కానీ ఇప్పుడు ఏసీ రూముల్లో మంచాల మీద, కుర్చీల్లో, సోఫాల్లో కూర్చుని ఆడేసుకుంటున్నారు. శరీరక సౌష్టవం కోసం, మానసిక ఉల్లాసం కొరకు తర తరాలనుండి ఆటలు ఒక అద్భుతమైన సాధవముగా ఆటలు మనం పరిగణిస్తుంటాం. మన వాళ్ళు రక రకాల ఆటలు ఆడుతూ ఉండేవారు. సెలవులు వచ్చాయంటే అమ్మమ్మ ఇంటికో, మేనత్త ఇంటికో వెళ్లి హాయిగా ఆటలాడుకునేవాళ్ళం. కానీ ఇప్పుడు అవి కనిపించడం లేదు. 2లో



# కాషాయం అవుతున్న కొండగట్టు

## - నేటి నుండి చిన్న హనుమాన్ జయంతి వేడుకలు
## - మౌలిక వసతులు ఏర్పాట్లు చేసిన అధికారులు

సూర్య మల్యాల

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యం పేట(కొండగట్టు ) ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు ఆంజనేయస్వామి వారి ఆలయంలో నేటి నుండి ఈ నెల 13 వరకు చిన్న హను మాన్ జయంతి ఉత్సవాలు జరిపేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రస్తుతం ఎండలు తీవ్ర స్థాయిలో ఉన్నందున భక్తులకు మాల స్వాములకు ఆలయ ప్రాంగ ణంలో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు.. భక్తులు మాలస్వాములకు (మిగతా 2లో)





## యాసంగి ధాన్యం కొనుగోళ్లలో 2లో

# తరుగు, కోతలు విధించవద్దు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



## చోరీకి గురైన మొబైల్ ఫోన్లను

# బాధితులకు అప్పగించిన జిల్లా ఎస్పీ

- 10 లక్షల విలువైన 100 ఫోన్ల రికవరీ - జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

సూర్య రాజన్న సిరిసిల్ల

2లో



# చిన్ననాటి సరదాలేవి? ఆటలేవి?

**సూర్యముస్తాబాద్**

వైకుంఠ పాళీ, గోటిబిళ్ళ, బిళ్ళంగోడు, గిల్లి దండా, ఛిల్లా కట్టే.. ఇలా ఎన్నో ఆటలు. ఇప్పుడు ఇవేం కనిపించడం లేదు శారీరక శ్రమ లేనేలేదు. కబడ్డీ, క్రికెట్, హాకీ, బ్యాడ్మింటన్ లాంటివి మాత్రమే కనిపిస్తున్నాయి. కోతి కొమ్మచ్చి, దొంగ పోలీస్, నేల-బండ, తొక్కుడు బిళ్ళ, బొమ్మల పెళ్ళి ఇలాంటివి కనుమరుగు అయిపోయాయి. సోషల్‌మీడియా, వీడియోలు, ఇంటర్నెట్ గేమ్స్‌లో తలమునకలు అవుతున్న యువత అనేక బాల్య స్మృతుల్ని కోల్పోతుంది. చిన్న వయసు పిల్లలు కొన్ని గంటలకుపైగా స్మార్ట్‌ఫోన్‌లోనే గడుపుతున్నారంటే పరిస్థితి ఎలా తయారైందో అర్థం చేసుకోవచ్చు. మూడేళ్ల వయసు పిల్లలు స్మార్ట్ ఫోన్ కి బానిసలుగా మారారు.చేతిలోంచి ఫోన్ లాక్కుంటే రెండేళ్ళ లోపు పిల్లలు ఏడుపు లంకించుకు ంటారు. కోవిడ్ మహమ్మారి పిల్లల చదువులను దారుణ ంగా దెబ్బతీసింది. దీంతో వారంతా స్మార్ట్‌ఫోన్లకు బానిసలుగా మారిపోయారు. ఆన్‌లైన్ క్లాసుల



కారణంగా తల్లిదండ్రులు పిల్లలకు అనివార్యంగా స్మార్ట్‌ఫోన్లు చేతికివ్వాల్సి వచ్చింది. కొవిడ్ మనల్ని వీడినా స్మార్ట్‌పోన్ల వాడకం అలవాటు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్, ఫేస్‌బుక్, టెలిగ్రాం,ఎక్స్.. వంటివి సోషల్ మీడియ ఖాతాలు సృష్టించు కోవడానికి అనుమతులివ్వగా.. పదేండ్లలోపు పిల్లలు కూడా తప్పుడు వయసుతో ఖాతాలు తెరుస్తున్నారు. వీటిపై ఆయా సంస్థలు నివారణ చర్యలు చేపట్టడంలేదు. దీంతో ఫోన్‌కు బానిసై మానసిక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారు. ఈ వయో పరిమితిని 15 ఏండ్లకు పెంచాలని కొంత మంది అభిప్రాయ పడుతున్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా వారికి సోషల్ మీడియా ఖాతాలు ఇవ్వకూడదు. కానీ అవేం జరగడంలేదు. చిన్నారులు ఖాతాలు ఎడాపెడా తెరిచేస్తున్నారు. తల్లిదండ్రులు ఉద్యోగస్తులు, వ్యాపారులు కావడం వల్ల వారిపై అజమాయిషీ వుండడంలేదు. ఒత్తిడి దూరం కావడానికి కొంత మంది స్మార్ట్ ఫోన్లు ఇస్తు న్నారు. స్కూల్ కార్యక్రమాలు ఆన్‌లైన్ కావడం వల్ల ఇది ఒక్క వ్యసనంగా అలవాటయ్యాయని తెలుస్తోంది. యథా పేరెంట్స్%ా% తథా చిల్డ్రన్స్ అన్నట్టుగా తల్లిదండ్రులు ఎక్కువగా గాడ్జెట్స్ వాడటం వల్ల పిల్లలు స్మార్ట్ ఫోన్లకు అతుక్కుపోతున్నారు. మార్కెట్లోకి వచ్చే కొత్త ఫోన్లకు పిల్లలు త్వరగా అట్రాక్ట్ అవుతున్నారు. తల్లిదండ్రుల మీద వత్తిడి తెచ్చి మరీ కొత్త గాడ్జెట్స్ కొనేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే బాల్యం స్మార్ట్ ఫోన్లకు బందీ అయి, ఉల్లాసంగా మాయం అయ్యే ప్రమాదం ఉంది.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లలో తరుగు, కోతలు విధించవద్దు

**02 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో ఎలాంటి తరుగు, కోతలు విధించవద్దని, ధాన్యం కల్లాల వద్ద రైతులకు అన్ని వసతులు కల్పించాలని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల శాఖ అధికారులతో, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ప్రభుత్వం ఎటువంటి లోటూ రానివ్వడం లేదని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా చొప్పదండి నియోజక వర్గంలో ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చివరి ఆయకట్టు వరకు సాగు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. గత కొనుగోళ్లలో రైతుకు 48 గంటల్లోగా ధాన్యం విక్రయ సొమ్ము చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు.యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుకు కావలసిన అన్ని వసతులు, సౌకర్యాలను కల్పించాలని సూచించారు. తేమ, తాలు పేరిట ధాన్యంలో కోతలు, కటింగ్ వంటివి చేయరాదని అన్నారు. రైతులు ఎక్కువ కాలం కల్లాల వద్ద నిరీక్షించకుండా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా చేసే లారీలు వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లరకు తరలించాలని అన్నారు. రైస్ మిల్లర్ల సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో గత పంట సీజన్లలో ఎలాంటి కోతలూ లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుత యాసంగిలోనూ అదే తరహాలో కొనుగోళ్లు జరపాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కట్టింగ్ విధించవద్దని మిల్లర్లను ఆదేశించారు. రైతులు శుభ్రమైన, పక్వానికి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా గతంలోనే హార్వెస్టర్లకు సమావేశం నిర్వహించామని తెలిపారు. షెడ్యూల్ హార్వెస్టింగ్ పై కూడా అవగాహన కల్పించామని అన్నారు. కాబట్టి ఈసారి మిల్లర్లకు ఇబ్బందులు ఉండవని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

## - 25 లక్షల విలువగల 28.6 తులాలు బంగారు ఆభరణాలు స్వాధీనం
## - అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి
## - జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల:**

జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుత ూ పోలీసులకు సవాల్ గా మారిన నేరస్థుడు బక్క శెట్టి కొమరయ్య ఏ రేగుల అజయ్ కుమార్ (53) పోలీసులు అరెస్ట్ చేసి అతని నుండి 25 లక్షల విలువగల 28.6 తులాలు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకా రం జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాజారం గ్రామానికి చెందిన బక్క శెట్టి కొమురయ్య మంచిర్యాల జిల్లా కేంద్రం తిలక్ నగర్ ల నివాసం ఉంటున్నాడు. దొంగతనాలు వృత్తిగా పూర్తిగా ఇతను తన జీవితాన్ని గడుపుతూ ఇతను మొదటగా హైదరాబాద్ లోని కోటి లో గల కింగ్ లారీ ట్రాన్స్పోర్ట్ లో పనిచేసి అతని యజమాని జీతం ఇవ్వడం లేదని మొట్టమొదటగా లారీలోని పాటలు పాడె డెక్కును దొంగతనం చేసి పోలీసుకి దొరికి జైలుకు వెళ్లి వచ్చినాడు.



హైదరాబాద్ లో పలు దొంగతనాలు చేసి పోలీసులకి చిక్కి చంచల్ గుడా జైలుకు వెళ్లి వచ్చినాడు. బయటకు వచ్చిన తర్వాత దొంగతనాన్ని తన వృత్తిగా ఎంచుకొని వివిధ ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చాడు..2018-2021 వరకు వరంగల్ సెంట్రల్ జైల్లో ఉండి వచ్చినాడు. ఇట్టి నేరస్థుడు ఇప్పటి వరకు 25 దొంగతనాలకు చేయడ%శీ% జరిగింది. జగిత్యాల పట్టణం లో ని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసి తప్పించుకు తిరగుతున్నాడు . ఏప్రిల్ 9వ తేదీన కొత్త బస్టాండ్ లో చౌరస్తా ఏరియాలో వాహన తనిఖీ చేస్తుండగా అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న నెరస్తున్ని పట్టుకుని విచారించగా అతని వద్ద బంగారు నగలు పట్టుబడ్డాయి. పంచుల సమక్షం లో పూర్తి విచారణ చేసి అనంతరం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పి తెలిపారు. దొంగను పట్టుకొని అతని వద్ద నుండి సొత్తును రికవరీ చేయడానికి ప్రతిభ కనబరిచిన జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్ ఐ లు కిరణ్, గీత, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ లు విశాల్, జీవన్, మల్లేష్ ,గంగాధర్, సంతోష్, రాజిరెడ్డి లను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ రివార్డు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తుల సంచారం కనిపించినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.

# చోరీకి గురైన మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన జిల్లా ఎస్పీ

## - 10 లక్షల విలువైన 100 ఫోన్ల రికవరీ
## - మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సిఈఐఆర్ వెబ్ సైట్ లో నమోదు చేయాలి
## - జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో చోరీకి గురైన,పోయిన మొబైల్ ఫోన్‌లను రికవరీ చేసి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బాధితులకు అప్పగించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు పది లక్షల విలువైన 100 మొబైల్ ఫోన్ లను జిల్లా ఎస్పీ మహేష్ బిగ్ బి గితే బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకోకుండా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా వెంటనే ప్రభుత్వ వెబ్సైట్ అయిన సిఈఐఆర్ వెబ్సైట్లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.జిల్లాలో మొబైల్ ఫోన్ చోరీలకు సంబంధించి నమోదైన ఫిర్యాదులలో 84.1 శాతం రికవరీ చేశామని ఆయన వెల్లడించారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికి భారత ప్రభుత్వ సంస్థ అయిన డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ మే 2023 నుండి సీఈఐఆర్ వెబ్సైట్ను అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. ఈ వెబ్సైట్లో ఫిర్యాదు చేస్తే చోరీకి గురైన ఫోన్లను రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మొబైల్ ఫోన్ చోరీలకు సంబంధించి 1887 ఫిర్యాదులు నమోదు కాగా 1557 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అప్పగించామని వెల్లడించారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్ లను 84.1శాతం రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు. మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ లను జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి రికవరీ చేసి అందించినందుకు బాధితులు జిల్లా ఎస్పీకి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, ఐ టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, ఎస్.ఐ శ్రీకాంత్, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాషాయం అవుతున్న కొండగట్టు

(మొదటి పేజి తరువాయి)

ప్రత్యేకంగా మంచినీటి కోసం చల్లని నీటినితాగేందుకు రంజాన్లలో ప్రధాన రహదారుల వెంట మంచినీటి వసతిని కల్పించారు. కొండగట్టుకు మాల విరమణ చేసేందుకు వచ్చే హనుమాన్ స్వాములు భక్తుల కోసం కొండగట్టు పై స్నానాల గుండంలో మంచినీటితో నింపారు. భక్తులు స్వాముల దర్శనం కోసం క్యూ పద్ధతిలో పాటించేందుకు భారీకేడ్లని ఏర్పాటు చేశారు.. కొండగట్టు పైకి దర్శనం కోసం వచ్చేందుకు వాహనాలు నాచుపల్లి జేఎన్టీయూ కళాశాల ప్రాంతంలో పోలీసులు పార్కింగ్ను ఏర్పాటు చేశారు. కొండగట్టు క్రింద జగిత్యాల రోడ్డు నుండి పైకి వెళ్లేందుకు కేవలం నడక దారిలో మాత్రమే వెళ్లేందుకు అనుమతి మాత్రం ఉందని ఎలాంటి వాహనాలను అనుమతించబోమని సిఐ నీలం రవి తెలిపారు... శుక్రవారం నుండి చిన్న హనుమాన్ జయంతి వేడుకలు ప్రారంభమవుతున్న దృష్ట్యా హనుమాన్ మాలస్వాములు ఇప్పటికే కాలినడకన తండోపతండాలుగా పాదయాత్ర చేస్తూ గుట్ట పైకి చేరుకుంటున్నారు..జై హనుమాన్ జై శ్రీరామ్ అంటూ...కొండగట్టు పైకి చేరుకోవడంతో ఆలయ ప్రాంతమంతా కాషాయం అయిపోయింది..

### చిన్న హనుమాన్ జయంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం...

**- ఆలయ ఈవో శ్రీకాంత్ రావు...**

నేటి నుండి ఈ నెల 13 వరకు కొండగట్టుగుట్టపై చిన్న హనుమాన్ జయంతి జరుపనున్న దృష్ట్యా భక్తులు మాలస్వాముల కోసం మౌలిక వసతులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు.. భక్తులకు మంచినీటి వసతి చలువ పందిర్లు మరుగు దొడ్లతోపాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అలాగే భక్తుల కోసం 4. 20 లక్షల లడ్డు ప్రసాదాలను తయారుగా ఉంచామని తెలిపారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 11 ఏప్రిల్ 2025




# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**సూర్య రుద్రంగి**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో మార్కెట్ యార్డు, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులకు సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారనీ, రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరపున అందిస్తుందన్నారు. రైతుల ప్రయెజనాల కోసం రైతు రుణమాఫీ చేయడం



జరిగిందన్నారు. సన్నరకం వడ్లను పండించే రైతులను ప్రోత్సహించాలని ప్రతి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం 1వేల నష్ట పరిహారం చెల్లించామన్నారు. సన్న బియ్యం పంపిణీపై బిజేపి వారు రాజకీయం చేస్తున్నారన్నారు. బిజేపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యాన్ని ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై చిన్న, చూపు చుస్తుందన్నారు. రుద్రంగి మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సివిల్ సప్లై అధికారులు వసంత లక్ష్మి, రామకృష్ణ, సత్యనారాయణ, తాసీల్దార్ శ్రీలత, మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, పీఏసీఎస్ డైరెక్టర్లు కేసిరెడ్డి నర్సరెడ్డి, పుట్కపు మహేష్, నాయకులు సామ మోహన్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, గడ్డం స్వామి, తర్రె లింగం, గండి అశోక్, పుట్కాపు మహిపాల్ రెడ్డి, దాసరి గంగారాజం, యాదయ్య, పూదరి మహిపాల్, దెయ్యాల శ్రీనివాస్, ఆర్మూర్ నర్సయ్య, పాటు రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేద సన్న బియ్యంతో మూడు పూటల తినాలి

**- జిల్లా మహిళా అధ్యక్షురాలు కామిని వనిత**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకంలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్‌లో చేనేత కార్మికుడి ఇంటిలో సిరిసిల్ల మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సన్న బియ్యంతో వండిన భోజనం తిన్నారు.ధనికుడే కాకుండా ప్రతి నిరుపేద కూడా సన్న బియ్యంతో మూడు పూటల తినాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత –నలినీకాంత్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని చేనేత కార్మికుని ఇంట సన్నబియ్యం భోజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దొడ్డ బియ్యం పంపిణీ చేస్తే అవి తినడానికి ఇబ్బందికరంగా ఉండటంచే వాటిని అమ్మేసి డబ్బులు తీసుకొని సన్న బియ్యం తీసుకునేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి ఇబ్బందులను గుర్తించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సన్న బియ్యం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబంలోని సభ్యులందరూ కడుపునిండా భోజనం చేస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ సామల రోజా, సుధ, సిరిసిల్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కాజా పాల్గొన్నారు.

## క్రీడ వార్షికోత్సవ వేడుకలు...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా క్రీడ వార్షికోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శ్రీనివాస్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని అన్నారు .వినూత్న కార్యక్రమాలు అమలు అవుతున్నాయని వచ్చే విద్యా సంవత్సరంలో తల్లి దండ్రులు తమ పిల్లల్ని ప్రైవేట్ బడికి పంపకుండా ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో చేర్పించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఏ ఏ పి సి చైర్మన్ స్వర్ణలత,మాజీ ఎంపిటిసి అరుణ్ కుమార్, మండల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉదయలక్ష్మి, ఉపాధ్యాయులు లావణ్య,రజిత, ప్రవీణ, మౌనిక,మనోజ్ కుమార్, పద్మ గంగాశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 5 గ్రామాల్లో వరి దాన్యం కొనుగోలు ప్రారంభం

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని పెద్ద లింగాపూర్, దాచారం, తేనుగువానిపల్లే, సిరికొండ, అనంతగిరి గ్రామాల్లో మాంకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల ఐకేపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగం దుల ప్రసాద్ ప్రారంభించారు.రైతులు నాణ్యమైన దాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ ఎంఏ ఫారుఖ్, ఎంఏఓ సురేష్ రెడ్డి, ఐకేపి ఏపిఎం కట్ట వాణిశ్రీ,ఆర్ఐ సంతోష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి,ఇల్లంతకుంట మాజీ పాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అల్లెపు రజినీకాంత్, కేతిరెడ్డి వెంకట్ రెడ్డి, నర్సింగం, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి నవీన్ రెడ్డి, ఆయా గ్రామాల విఓ అధ్యక్షురాళ్లు, నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ కార్మికుల

## పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

**- 2వ పీ.ఆర్.సి.ని వర్తింపజేసి వేతనాలను 18000ల కనీస వేతన అమలు చేయాలి**

**సూర్యముస్తాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో వేస్తా అన్న వేత నాలు నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని గురువారం రోజున ముస్తాబాద్ మండల గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ముస్తాబాద్ ఎంపీడీవోకు సమ్మె వినతి పత్రం ఇచ్చారు.ఈ సంద ర్భంగ వారు మాట్లాడుతూ ఎన్నికల ముందర మేం అధికారంలోకి వస్తే కనీస



వేతనాలు అమలు చేస్తాం అర్హత కలిగిన వాళ్ళను పర్మినెంట్ చేస్తా మని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అవి అమలు చేయకపోగా నెలలు తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉంటున్నాయని విమర్శించారు. పెరిగిన ధరలతో చాలీచాలని వేతనాలతో అవి సకాలంలో రాక గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా ఇస్తామన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, బాబు, రమేష్, లక్ష్మణ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియషన్ అధ్యక్ష పదవిపై ఉత్కంఠకు తెర

**- ఇద్దరి అభ్యర్థుల మధ్య కుదిరిన సయోధ్య**

**- చెరో 6 నెలలు అధ్యక్ష పదవి బాధ్యతలు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం బార్ అసోసియేషన్ హాల్లో జరగగా అధ్యక్ష పదవికి పోటీ చేసిన గుండా రవి, గుడిసె సదానందంకు చెరి 48 ఓట్లు రావడంతో ఎన్నిక టై అయింది. దీంతో ఎన్నికల అధికారి ఇద్దరి అభ్యర్థులతో చర్చలు జరపగా ఇరువురు సభ్యులు ఒప్పుకోకపోవడంతో ఎన్నికను ఎన్నికల అధికారి కేశన్నగారి గోపికృష్ణ వాయిదా వేశారు. గురువారం మరొకసారి ఎన్నికల అధికారి ఇద్దరు సభ్యులతో సమావేశం నిర్వహించగా, శాంతియుత వాతావరణంలో ఇరువురు సభ్యులు చెరి ఆరు నెలలు అధ్యక్ష పదవిలో కొనసాగుటకు ఒప్పుకున్నారు. మొదటి ఆరు నెలలు గుండా రవి, తర్వాత ఆరు నెలలు గుడిసె సదానందం పదవిలో కొనసాగుటకు ఒప్పందం కుదిరింది. దీంతో నిన్నటి నుండి ఉత్కంఠకు దారి తీసిన అధ్యక్ష ఎన్నికలకు తెరపడింది.

## గల్ఫ్ అడ్వైజరి కమిటి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

**- కమిటీ గౌరవ సభ్యులుగా ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కోసం ఎన్నారై పాలసీ, గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం,వారి సమస్యలపై అధ్యయనం కోసం అడ్వైజరీ కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఎఫ్ఎస్ బీఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డిలను, గౌరవ సభ్యులుగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, టీజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్‌తో పాటు 7గురు సభ్యులతో కూడిన కమిటీని నియమిస్తూ సిఎస్ శాంత కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అడ్వైజరీ కమిటీ రెండు సంవత్సరాల పాటు ఉండునట్లు పేర్కొన్నారు.

## నెహ్రూ నగర్ పాఠశాలలో ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్

**సూర్య రాజన్న సిరిసిల్ల**




సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ పాఠశాలలో గురువారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ మాట్లాడుతూ హర్యానా రాష్ట్ర విశేషాలు, భాష,వేషాధారణ,భౌగోళిక స్వరూపం,రాజకీయ అంశాలు, సాంస్కృతిక విషయాలను విద్యార్థులకు వివరించార. విద్యార్థులు హర్యానా రాష్ట్ర వేషధారణలో పాల్గొని,తెలుగు వ్యవహారిక పదాలను హర్యాణ్వి భాషలో చెప్పించారు. విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ దూస రఘుపతి హాజరు కాగా పాఠశాల ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, రఫీయుద్దీన్,త్రివేణి, చందన, కరుణతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం

**సూర్య గంభీరావుపేట**



మండలంలోని గజ సింగవరం సముద్రాలింగాపూర్ గోరంటాల తదితర గ్రామాలలో గురువారం మధ్యాహ్నం అకాల వర్షం కురిసింది. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. యాసంగి వరి కోతలు ప్రారంభించిన సమయంలో వర్షం కురుస్తుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

## నూతన కమిటీ సభ్యులకు బీజేపీ నేత వికాస్ శుభాకాంక్షలు

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణ నూతన కమిటీ సభ్యులకు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో గురువారం చాయి పే చర్చ కార్యక్రమంలో పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్‌తో పాటు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 11 ఏప్రిల్ 2025



# కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు

## - ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంశుక్రవారం చిన్న జయంతి ఉత్సవాలపై అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి పరిశీలించారు. ఈనెల 11న ప్రారంభమయ్యే చిన్న జయంతి ఉత్సవాలు 13 వరకు జరగబోయే ఉత్సవాలపై ఎమ్మెల్యే సత్యం ఆలయ కార్యనిర్వహణ అధికారితో కలిసి ఆలయ సమావేశం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత, అన్ని శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేసి పనులను



వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొండగట్టుపై అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, సిఐ నీలం, రవి ఎస్సై నరేష్ కుమార్,ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పిటిసి దారం ఆదిరెడ్డి, మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, శనిగరపు తిరుపతి, మ్యాక లక్ష్మణ, ముత్యాల నరసింహ రెడ్డి, తాళ్ల హరినాథ్, నేరెళ్ల సతీష్ రెడ్డి, కోలకాని మారుతి, నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంకు వంద కోట్ల వ్యాపారానికి ఎదగాలి

## - అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల గాయత్రి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఈ ఏడాది వందకోట్ల వ్యాపార టర్నోవర్ కు చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆకాంక్షించారు. గురువారం నాడు గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకొని వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల కేంద్రంగా ప్రస్థానాన్ని ప్రారంభించిన గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించి, కర్ణాటక మహారాష్ట్ర లకు




విస్తరించ తలపెట్టడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల కేంద్రంగా గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అభివృద్ధి వెనుక బ్యాంకు సీ.ఇ.వో, సిబ్బంది కృషి, పట్టుదల వున్నాయన్నారు. భవిష్యత్తులో గాయత్రి బ్యాంకు మరింత అభివృద్ధిని సాధించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లీడ్ బ్యాంకు మేనేజర్ రాంకుమార్ మాట్లాడుతూ ఖాతాదారుల సమస్యల పరిష్కారంలో గాయత్రి బ్యాంక్ అగ్రస్థానంలో ఉంటున్నారు. నిరర్థక ఆస్తుల నిర్వహణలో గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పనితీరు అద్భుతం అని ప్రశంసించారు. కార్యక్రమంలో పాల్గొన్న గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి కోపరేటివ్ అభివృద్ధి ప్రస్థానాన్ని వివరించారు.కార్యక్రమంలో గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ జి.ఎం (అడ్మిన్) శ్రీలత, జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయం సూపరింటెండెంట్ బి.సుజాత, సహకార శాఖ సిబ్బంది, గాయత్రి బ్యాంకు ఖాతాదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సంక్షేమ ఫలాలు...

## - జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు
## - వరంగల్ సభను విజయవంతం చేయాలి

**సూర్య మెట్‌పల్లి**

తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. వరంగల్ సభ నేపథ్యంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి విద్యాసాగర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం పాటుపడేది ఒక బిఆర్ఎస్ పార్టీయే అని, బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజల బతుకులు




బాగుపడతాయని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని, గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామని రేవంత్ రెడ్డి సర్కారు తెలంగాణ రాష్ట్ర ప్రజలను విస్మరిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. 25 ఏళ్ల పార్టీ ఆవిర్భావ పండగల సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే గులాబీ పండగ సభకు ప్రతి కార్యకర్త తరలిరావాలని పిలుపునిచ్చారు.

**- ఆటో కార్మికుల ఆర్థిక సహాయం**

ఈనెల 27న వరంగల్‌లో జరిగే గులాబీ పండుగ సభకు మల్లాపూర్ మండలానికి చెందిన ఆటో కార్మికులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌లకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ ఎంపీపీ మారుసాయిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, దశరథ్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో పోషణ్ పక్వాడా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి అంగన్వాడి కేంద్రంలో గురువారం సూపర్వైజర్ లావణ్య ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. శిశువులలో ఇన్ఫెక్షన్లను నివారించడానికి చేతులు కడుక్కోవడం, పరిశుభ్రతలపై తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం వెల్దుర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో కిషోర బాలికలకు, గర్భిణీలకు రక్తహీనత నివారణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు రజిత, అంగన్వాడీ టీచర్ నీరజ, ఆయా పద్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు రెండు సంవత్సరాలలోపు పిల్లల తల్లులు, కిషోర్ బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ ఏర్పాటు

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఉత్సవ కమిటీ గురువారం ఏర్పాటయింది. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డితో పాటు 11 మంది సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎండోమెంట్ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపించగా,ఈ మేరకు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పరిశుభ్రత తప్పనిసరి

**సూర్య మల్లాపూర్**

మండలంలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మణెమ్మ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యమైన ఎదుగుదలకు పౌష్టికాహారంతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఎప్పటికప్పుడు చేతులు శుభ్రంచేసిన తర్వాతే ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శంకరమ్మ, అంగన్ వాడీ ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.



# గ్రామ సమస్యలపై విప్ కు వినతి

**సూర్య పెగడపల్లి**

మండలంలోని అడవ పల్లె గ్రామంలోని పలు అభివృద్ధి పనులకై గురువారం గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ధర్మపురి క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ప్రజలు రైతులు పలు సమస్యలు ఎమ్మెల్యేకు వివరించగా సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూసాల శోభ తిరుపతి.,సింగిల్ విండో డైరెక్టర్ అడుప తిరుపతి,బొద్దు రమేష్, సురేష్,లింగయ్య,పచ్చిబోయి జలపతి,చంద్రయ్య, నవీన్ పాల్గొన్నారు.



## జాతరకు ముస్తాబైన
# శ్రీ సీతా రామస్వామి దేవాలయం

**సూర్య మేడిపల్లి**

ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో పౌర్ణమి సందర్భంగా మండలంలోని కొండాపూర్ గ్రామంలో రెండు రోజులు జరుగబోయే జాతరకు శ్రీ సీతా రామస్వామి కొండ కొండపై వెలసిన శ్రీ సీతా రామస్వామి దేవాలయం దేదీప్యమానంగా సుందర విద్యుత్ దీపాలతో ముస్తాబు అయింది. ప్రతి



సంవత్సరం గ్రామంలోని వివిధ గ్రామాల నుండి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఉదయాన్నే శ్రీ సీతా రామస్వామి నీ కనులారా దర్శించుకొని కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించు కొంటారు.సాయం కాలంలో గ్రామంలోని ఎడ్ల బండ్లు, వాహనాలు కొండచుట్టు తిరిగే ఆనవాయితీ కొనసాగుతుంది. మండపంలో వేద మంత్రోచ్ఛారణతో అశ్వమేధ యాగం, శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాలు జరిగిన అనంతరం శనివారం తెల్లవారు జామున కొండచుట్టూ శ్రీ సీతా రామస్వామి రథోత్సవం జరుగుతుంది.ఈ రథోత్సవం కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొంటారు. జాతరలో ఎలాంటి ఇబ్బందులూ జరుగకుండా కొండచుట్టు తిరిగే ఎడ్ల బండ్లకు, వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా గురువారం రోజు మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్, దేవాలయ కమిటీ మాజీ ప్రెసిడెంట్ ముస్కెం జలంధర్, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## సింగరేణి కాలరీస్‌ను

# ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దండి

### - డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎన్. నాగేశ్వర రావు

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్‌లో ప్రమాదాలు జరగకుండా, భద్రతను గట్టిగా పాటిస్తూ, అన్ని విధాలా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదరహిత సంస్థగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎన్.నాగేశ్వర రావు గుర్తు చేశారు. ఈ మేరకు గురువారం ఇక్కడి అర్జీ.1 ఏరియా కాన్ఫరెన్స్ హాల్‌లో రామగుండం రీజియన్ రక్షణ అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సులో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ బానోతు వెంకన్న, సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్, అర్జీ-1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, అర్జీ-3 జిఎం ఎన్.సుధాకర్ రావు, జిఎం ఏపీఏ నాగేశ్వర రావు, రెస్క్యూ జిఎం శ్రీనివాస్ రెడ్డి, అర్జీ-2 ఇంచార్జ్ జిఎం రాముడు, రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం కే.హెచ్.ఎన్. గుప్తాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు మాట్లాడుతూ బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు




రక్షణ పై పూర్తి అవగాహనా ఉండేలా చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గనులపై ముఖ్యంగా పని ప్రదే శాల్లో రక్షణ స్లోగన్స్ ఏర్పాటు చేయాలని, భూగర్భ గనులలో త్రాగునీరు, రెస్ట్ షెల్టర్స్, ఫస్ట్ ఎయిడ్ షెల్టర్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. "రిజల్ట్ ఓరియంట్ ఇన్స్ స్పెక్షన్", "సెల్ఫ్ రెగ్యు లేషన్" అమలు పరాచాలని, రూఫ్ ఫాల్ కాకుండా స్టాట కంట్రోల్ చాల ముఖ్య మైనదని దీనిని సద్వినియోగ పరుచుకోవాలని సూచిం చారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రూఫ్ లను కింద పడకుండా జాగ్రత్తగా కాపాడాలని, అలాగే సైంటిఫిక్ స్టడీ చేస్తూ ఎల్లవేళలా పర్యవేక్షిస్తూ ఉండాలని, ఇన్ ద్యూస్ బ్లాస్టింగ్‌లో తగు జాగ్రత్త చర్యలు తీసు కోవాలని, సపోర్ట్ ప్లాన్‌ను నిరంతరం పరిశీలిస్తూ, రూఫ్ సపోర్ట్‌ను నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. పనిలో ఆతృత అవసరం లేదని, జీరో హార్మ్-జీరో ఆక్సిడెంట్ అనేది కంపెని లక్ష్యం అనే విషయాన్ని తెలుసు కొని ప్రమాద రహిత సింగరేణిగా మార్చేందుకు జాగ్రత్తతో పనిచేయాలని సూచించారు. ఆయా బొగ్గు గడుల్లో గతంలో జరిగిన ప్రమాదాలపై సమీక్షించి, ఆ ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవలసిన రక్షణ చర్యల పై సమావేశంలో సమీక్షించారు. ఏరియాల వారిగా రక్షణ వ్యవస్థ పటిష్టం చేసేందుకు చేపట్టవలసిన ప్రణాళికల గురించి అధికారుల యొక్క సూచనలు సలహాలు తీసుకోవడం కనిపించింది. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ఏజెంట్లు చిలక శ్రీనివాస్, రమేష్, అధికారులు సాయి ప్రసాద్, నెహ్రూ, మల్లేశం, రమేష్ కుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ అధికారులు, వివిధ గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

---

# ఆదివాసీ హక్కుల సంఘీభావ వేదిక కరపత్రం ఆవిష్కరణ

**సూర్య -పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లిలోని బస్టాండ్ వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఏప్రిల్20 న నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో గురువారం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్‌లు ముడిమడుగుల మల్లన్న, కె. విశ్వనాథ్, తాళ్లపల్లి లక్ష్మణ్‌లు మాట్లాడుతూ అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్, ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అన్నారు. అందులో భాగంగా ఆరు నెలల పసి



గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుకవ మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు, దళితులు, మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. భూమి, భూక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాం డను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందనీ తెలిపారు. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సిఎల్‌సి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ యంఎల్ఏ కూనంనేని సంబశివరావు, సిఎల్‌సి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ యంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు, మార్వాడి సుదర్శన్, బాలసాని రాజయ్య, బాపన్న, వెల్తురు సదానందం, గుమ్మడి కొమురయ్య, రామిళ్ల బాపు, కొలిపాక రవీందర్, నారా వినోద్, బొడ్డుపల్లి రవి, ఎరుకల రాజన్న, కొంతం రాజు తదితరులు పాల్గొన్నారు.

---

## దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి

**- స్థానిక సంస్థల్లో బిజెపి విజయమే లక్ష్యంగా పనిచేయాలి**

**- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెపు జనార్ధన్ రెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




ఏకాత్మత మానవతావాదం అంత్యోదయ భావనతో ప్రేరణ పొందిన భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశ హితం కోసం పనిచేస్తుందని, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కిసాన్ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ గూడెపు జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం లో "గామ్ చలో బస్తి చలో" ప్రోగ్రాం లో భాగంగా గ్రామంలో పర్యటించారు. అదేవిధంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి శుభ్రపరిచారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాన్ని, ఉపాధి హామీ పథకం పనులను,రేషన్ షాపులను సందర్శించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను,గ్రామస్తులను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో భారతీయ జనతా పార్టీని గెలిపిస్తే అప్పులో ఉప్పగా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామన్నారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు, నిధుల గురించి కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. దేశంలో ఈ పార్టీకి లేని విధానం సిద్ధాంతం బిజెపికి మాత్రమే ఉందని, మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు.ప్రతి కార్యకర్త తమ ఇంటిపై పార్టీ జెండాలను ఆవిష్కరించాలన్నారు. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలను చైతన్య పరచడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడెపు జనార్దన్ రెడ్డి, ముల్కోజు వెంకటేశ్వర్లు, ఎండి రఫిక్, మహేంద్ర చారి, ఓర్పుల శీను, కూస రాజు, ముస్కు కొమురయ్య, వెదునూరి వెంకన్న, గుడ్ల నరేష్, మంద రాంరెడ్డి, ముస్కు సంపత్ రెడ్డి,ముస్కు శివరామకృష్ణ, పెండ్లి శ్రీకాంత్, ఉప్పుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

---

## లబ్ధిదారుల ఇంట్లో ఎమ్మెల్యే సహపంక్తి భోజనం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వల గ్రామంలో తెల్లరేషన్ కార్డు సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సన్నబియ్యం బువ్వ ఎలా ఉందని రాజేశ్వరిని అడిగారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ఎన్నిక సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నెరవేర్చిందని అన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా పేదల కళ్ళల్లో ఆనందం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యంతో దళారులు, రైస్ మిల్లర్లు లాభం పొందారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య, ఎంపిడివో శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ సర్పంచ్ కరెంగుల రమేశ్, మాజి ఉప అర్కుటి సంతోష్, జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు పెగడ రమేష్, కాంగ్రెస్ నాయకులు ఓడ్నాల రమేష్, ఉప్పు సతీష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వల గ్రామంలోని అంగన్వాడి సెంటర్ (1)ను గురువారం ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ప్రతి రోజు గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఎంపిడివో తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నిషాంత్ రావు, అంగన్వాడి టీచర్, ఉన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**- ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ నర్సయ్య**

**సూర్య - పెద్దపల్లి రూరల్**




యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ నర్సయ్య సూచించారు. పెద్దకలవల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాలను నిరోధించడానికి విద్యా ర్థులలో అవగాహన పెంపొందించడానికి కళాశాల మత్తు పదార్థాల నిరోధక కమిటీ కోఆర్డినేటర్ బి.మురళి, మెంబర్ డాక్టర్ ఎ.నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ నర్సయ్య హాజరై మాట్లాడారు. విద్యార్థులు స్వయంగా చార్టుల పైన యువత ముత్తు పదార్థాలకు బానిసగా కాకుండా నిరోధించడానికి ఇచ్చే సందేశాలను, నినాదాలను ఆకర్షవంతంగా చూడగానే ఆ సందేశం చూసినవారికి అర్థమయ్యే విధంగా గీయడం జరిగిందన్నారు. విద్యార్థులు చాలా అద్భుతంగా మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా చార్టుల ద్వారా గీసిన సందేశాత్మక చిత్రాలు,నినాదాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని విద్యార్థులను అభినందించారు.డ్రగ్స్ నిరోధానికి విద్యార్థులు ముందుకు రావడం చాలా శుభ పరిణామం అని అన్నారు. కళాశాల డ్రగ్స్ నిరోదక కమిటీ విద్యార్థు లలో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను చాలా చక్కగా నిర్వహిస్తు న్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

## ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మంథని సంపత్

**సూర్య మంథని**



ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మంథని సంపత్ నియామకమయ్యారు. ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని సంపత్‌ను నియమిస్తూ సెక్రటరీ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు, హక్కులు,కార్మిక సంక్షేమమే ఎజెండాగా అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. నాపై నమ్మకంతో నన్ను నియమించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణలో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించింది

- భవిష్యత్‌తంతా బిజెపిదే - మొన్నటి ఎమ్మెల్సీ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి
- సీఎం రేవంత్ రెడ్డి బిజెపిని అడుగుపెట్టనీయమని పగటి కలలు కంటున్నాడు
- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**సూర్య కొత్తపల్లి/కరీంనగర్ రూరల్**

తెలంగాణలో బిజెపి ఎక్కడుందన్న గత ముఖ్య మంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్‌కు పరిమితమ య్యారని, బిజెపి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందని, నేడు కెసిఆర్ ధోరణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని, ఆయన కూడా బిజెపి సత్తా ఏంటో తెలిసి వచ్చేలా చేస్తామని, మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి ఏంటో చూపెట్టామని, భవిష్యత్తు అంతా బిజెపిదేనని, తెలంగాణలో తిరుగులేని శక్తిగా బిజెపి అవతరిం చిందని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. బిజెపి ఆవిర్భావ దినో త్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జామనపల్లి



గ్రామంలోని గండె రామారావు కళ్యాణ మండపంలో క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా బిజెపిని నిలువరించాలని, అడ్డుకోవాలని చూసినా అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని తెలిపారు. బిజెపిని అడుగుపెట్టనీయమని రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగటి కలలు కంటుం దన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా బిజెపికి ప్రపంచంలోనే రికార్డు ఉంద న్నారు. ప్రజలకు బిజెపి పట్ల ఉన్న విశ్వాసంతోనే దేశంలోని 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు, ఇంకో 6 భాగస్వామ్య ప్రభుత్వాలు (ఎన్డీఏ) కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, అందుకే స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాండ్ల గోపాల్, గూడెం శ్రీనివాస్, గుర్రం కమలాకర్ రెడ్డి, మాదాసు శివరామకృష్ణ శ్రీనివాస్, సునీల్, శేఖర్, యుధిష్టర్ శ్రీనివాస్, శంకరయ్య, అమరేందర్, రమేష్, సాయి, శ్రీకాంత్, సంజీవ్, శ్రీనివాస్, రాజు, హరీష్, వినయ్, రవి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరిం చుకొని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నాలుగు రోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాల కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్ కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు.అన్ని డిగ్రీ, పీజీ అనుబంధ కళాశాలల సమన్వయంతో విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఎన్ఎస్ఎస్ సెల్ లు కలిసి బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వీసి తెలి



పారు.ఇందులో భాగంగా 11-04-2025న ఉదయం 6:30 నిమిషాలకు కరీంనగర్‌లోని గీతా భవన్ నుండి 3.5 కిలోమీటర్ల ర్యాలీ విశ్వవిద్యాలయం వరకు చేరుకుంటుంది. అదే రోజు ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు వ్యాసరచన పోటీలను సైన్స్ కళాశాలలో నిర్వహించనున్నారు. 12-04-2025న ఉద యం 8 గంటల నుండి 10 గంటల వరకు రంగోలి కార్యక్రమాన్ని కామర్స్ కళాశాల ఆవ రణలో నిర్వహించనున్నారు. 10 గంటల నుండి ఒంటిగంట వరకు క్విజ్‌ను నిర్వహించనున్నారు. 13-04-2025న కామర్స్ కళాశాల సెమినార్ హాల్లో మహనీయుల జయంతి పురస్కరించుకొని కార్యశాలను నిర్వహించనున్నారు. 14-04-2025న 10 గంటల నుండి ఒంటి గంట వరకు ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహిస్తూ తర్వాత ముగిం పు కార్యక్రమాలను చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సెల్ సమన్వయకర్త డాక్టర్ ఇ.మనోహర్ పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో సిబ్లింగ్స్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రేమ ఆప్యాయతల ద్వారా సమాజంలో శాంతి యుత వాతావరణం నెలకొంటుందని, అభివృద్ధి సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్త పల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ పాఠశాలలో జాతీయ సిబ్లింగ్స్ (తోబుట్టువుల) దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ తోబుట్టువుల దినోత్సవం ద్వారా ఆనందాన్ని పెంపొందించవచ్చని మరియు కుటుంబం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరింపచేయవచ్చని తెలుపుతూ గృహాలలో సంతోషాన్ని ఇచ్చేది తోబుట్టువులే అని, వారిని ఆప్యాయతగా చూడ డం ద్వారా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించ



గల్లుతామని చెప్పారు. ప్రపంచం వ్యాప్తంగా వేడుకగా జరుపుకునే ఈ దినోత్సవం మన దేశంలో సైతం ఉత్సాహంగా ఉల్లాసంగా తోబుట్టువులందరు ఒక చోట సమూహంగా ఏర్పడి చాలా వైభవంగా నిర్వహించుకుంటారని గుర్తు చేశారు.మన దేశంలో సాంప్రదాయ పండు గైన రాఖీ పండుగ మాదిరిగానే ఈ దినోత్సవాన్ని ఉత్సవంలా నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ ఆనవాయితి ద్వారా ప్రేమ ఆప్యాయతను పెంపొందిస్తూ సోదర భావాన్ని చాటుతున్నామని చెప్పారు. వేడుకలలో భాగంగా చిన్నారులు ప్రద ర్శించినటువంటి బాహి బహన్ హమారా బాహి బహన్, అన్నదమ్ముల, అక్కచెల్లెల అనుబంధం జన్మజన్మల సంబంధం నృత్యాలు ఆలోచింప చేశాయి. పాఠశాల యాజమాన్యం వారు అంద రికి గ్రీటింగ్ కార్డ్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలను అందంగా తీర్చిదిద్ది వేడుకలను రెట్టింపు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ పట్టణంలో కలెక్టరేట్ ఎదురుగా వున్న రెవెన్యూ షెటర్లలో అవకతవకలపై విచారణ చేసి రెవెన్యూ అధికారులను రిమూవ్ చేయాలి. జిల్లా కలెక్టర్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ, ఫిర్యాదు చేయడం జరిగింది.పట్టణంలో మడిగెలు షెటర్లు దుకాణ సముదాయాలు,రెవెన్యూ షెటర్లలో అవకతవకలపై విచారణ చేసి రెవెన్యూ అధికారులపై చర్య తీసుకోవాలి. రెవెన్యూ క్లబ్ రెవెన్యూ ప్రాపర్టీ లో బ్యాంకు, హెూటల్, 37 ఇంటి నెంబర్లతో ఉన్న రెవెన్యూ ఆస్తులు. ఈ ఇంటి నెంబర్లపై మున్సిపల్ టాక్స్ 2002 నుండి 2024 సంవత్సరం వరకు,23 సంవత్సరాల నుండి 87,25, 532/-లక్షల రూ.లు కట్టాల్సింది. ఉండగా, నామమాత్రంగా కొంత కట్టి ఓపెన్ చేపించుకోవడం జరిగింది.



సంబంధిత అధికారులు వెంటనే మూసివేయాలని అదేవిధంగా మూడు సంవత్సరాలకు ఒకసారి టెండర్లు పెట్టాలి. నిబంధనలు ఉన్నా కూడా పట్టించుకోని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న, రెవెన్యూ, అధికారులు పై చర్య తీసుకుంటూ ఎలాంటి టెండర్లు పిలవకుండా 23 సంవత్సరాల నుండి ఒకే వ్యక్తిపై షెటర్లు ఉండ టం దీనికి సహకరించిన రెవెన్యూ అధికారులపై పూర్తి విచారణ చేసి అధికారులను రిమూవ్ చేయాలని కోరుతున్నాం. పల్లెల దేవరాజు సమాచార హక్కు చట్టం కార్యకర్త, మొగిలి సతీష్ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది.

## శేష వాహనంపై సీతారామస్వామి

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని శ్రీ సీతా రామస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజు గురువారం శ్రీ సీతారామస్వామి శేష వాహ నంపై భక్తులకు దర్శనమిచ్చారు. సీతారామ స్వామి శేష వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వ హించారు. స్వామివారికి మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**సూర్య జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలం లోని శాయంపేట గ్రామానికి చెందిన పుల్యాల వినోద్ నానమ్మ అయిన పుల్యాల ఓదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను గురువారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలు పుల్యాల ఓదెమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాయంపేట తాజా, మాజీ సర్పంచ్ ఆకినపల్లి సుజాత, భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మాసాడి కిషన్ రావు, యువ జన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు భారీ వర్ష సూచన

- ధాన్యం కొనుగోళ్లు త్వరగా చేపట్టాలని కలెక్టర్‌కు వినతి

**1సూర్య చొప్పదండి**



జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోల్లు త్వరగా చేపట్టాలని,కేంద్రాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు.గతంలో పంటల హార్వెస్టింగ్ సమయంలో అనేకసార్లు అకాల వర్షాలు పడి రైతుల ధాన్యం తడిసి పోవడమే కాక ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా పని భారం పెరిగిన విషయం తెలిసిందేనని తెలిపారు.వెంటనే కలెక్టర్ స్పందించి మార్కెట్ యార్డులు ఐకెపి సెంటర్లు, సహకార సంఘాలు తదితర సంస్థల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో త్వరితగతిన ధాన్యం కొనుగోలు, రవాణా జరిగే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, అందుకోసం హమాలీలు, గోనె సంచులు, సుతిలి, ట్రాన్స్‌పోర్ట్ అత్యవసరంగా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా తాడిపత్రిలు ఏర్పాటు చేయించాలని కోరారు.

## శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



భక్తి భజన ఆధ్యాత్మిక సేవ అనే నాలుగు ప్రధాన ఆశయాలతో ఇంటింటా సాయి తత్వాన్ని ప్రేమ తత్వాన్ని మానవతా విలువలను పెంపొందించే సదుద్దేశంతో గత పది సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి ప్రతి వేసవికాలంలో గురువారం రోజున పాదాచార్ల దాహార్తుల దాహన్ని తీసివేసే ఉద్దేశంతో ఉచిత చల్లని మజ్జిగ వితరణ గావించారు. శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి గౌరవాధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దాతల సౌజన్య సహకారంతో దాదాపు 250 నుండి 300 లీటర్ల చల్లని ఉచిత మజ్జిగను వితరణ గావిస్తున్నట్లు తెలియజేస్తూ దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు మధ్యాహ్నం రైతు బజార్ కార్నర్ డ్రగ్ మార్ట్ ఫార్మసీ ముందు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల 30 నిమిషాల వరకు చల్లని ఉచిత మజ్జిగను వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో నలుమాచు చంద్రశేఖర్ రాణి దంపతులు, కన్వీనర్ వెలిచాల చంద్రమోహన్ ఆముదాల లక్ష్మయ్య రామిడి శ్రీధర్ విశ్వనాథుల శ్రీనివాస్ కైలాస నవీన్ తొడుపునూరి తిరుపతి దయాసాగర్, సముద్రాల చంద్రమౌళి జైన అర్చన పూర్ణ మంజుల దిడిగె సాయి కృష్ణ రమేష్ శ్రీకాంత్ పవన్ సురేష్ హరికుమార్ తదితరులు ఈ సేవలో పాల్గొనడం జరిగింది.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు
# రాష్ట్ర స్థాయి రీజనింగ్, ఆప్టిట్యూడ్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రీజనింగ్, ఆప్టిట్యూడ్ వలన విద్యార్థులకు చాలా కీలకమైన అంశాలని, వారికి విజయాలను అందించడంలో విశేష పాత్ర పోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఇంటర్నేషనల్ రీజనింగ్ & ఆప్టిట్యూడ్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా వారి మేధస్సుకు కొలమానంగా రీజనింగ్ మరియు ఆప్టిట్యూడ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ అంశాలలో విద్యార్థులకు చాలా లాభాలు చేకూరుతాయని అభిప్రాయపడుతూ ముఖ్యంగా విద్యార్థులకు



సృజనాత్మకతతో పాటు కొత్త ఆలోచనలు పెంపొందిస్తూ నిర్ణయాత్మక శక్తిని పోషిస్తుందని తెలుపుతూ వారు అవలంభిస్తున్న విద్యా విధానానికి గొప్ప ప్రతీకా అని అభివర్ణించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఈ అంశం ద్వారా సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో మరియు సమాజంలో ఎదురవుతున్న పలు విషయాలను తెలుసుకోవడానికి దోహదపడుతుందని చెప్పారు.ఇటీవల కాలంలో ప్రముఖ పోటి పరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షకు అనూహ్య స్పందన వచ్చిందని ఈ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన సిల్వర్జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ పోటీలలో పాఠశాలకు చెందిన యల్. రామన్, 7వ తరగతి బంగారు పతకం, యం. శివేన్రెడ్డి, 8వ తరగతి, రజత పతకం, యస్.పి. క్రిష్ణ చైతన్య, 8వ తరగతి, బంగారు పతకం, జి. సాయి సంహిత్, 9వ తరగతి, బంగారు పతకం, పి. శ్లోక, 9వ తరగతి, రజత పతకం, యం. హిమేష్ చంద్ర, 10వ తరగతి, బంగారు పతకం, డి. ఉదయ శ్రీ, 10వ తరగతి, రజత పతకం, తదితరులు పతకాలు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.పతకాలు సాధించిన విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్లో మరిన్ని ఘన విజయాలను సాధించి పాఠశాలకు వన్నె తెవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతుడు జ్యోతి రావు పూలే

**సూర్య కొత్తపల్లి**

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతుడు జ్యోతిరావు పూలే అని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జ్యోతిరావు పూలే జయంతిని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ప్రజలకు,యువకులకు విద్యార్థులకు పిలుపునిచ్చారు.


### CHANGE OF NAME

BAJARU MALLAIAH (old Name) R/o., H. No: 5-104, RamaJipet (v), Raikal (m), Karimnagar, T.S, have Changed my name as BAIRI MALLAIAH (New name) S/O GANGAREDDY.

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## ఎన్.ఐ.టి నాగపూర్ ఆప్టిట్యూడ్ టెస్ట్లో పారమిత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ టౌన్**



ఎన్.ఐ.టి నాగపూర్ లో ఇటీవల నిర్వహించిన డెక్చర ఆక్సిస్' 25 (Dexter Axis' 25) ఆప్టిట్యూడ్ టెస్ట్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు 7వ తరగతి సారా సర్ఫరాజ్, 8వ తరగతి లింగాల హర్షిత, 9వతరగతి కందుకూరి రిషిత అత్యుత్తమ ప్రతిభ కనబరచి రెండవ రౌండ్కి అర్హత సాధించారు. నాగపూర్ ఎన్.ఐ.టి మార్చి 22, 23 తేదీలలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలలో పలు రాష్ట్రాల విద్యార్థులు నాలుగు విభాగాల క్రింద పాల్గొనగా 2వ విభాగంలో 9వ తరగతి చదువుతున్న కందుకూరి రిషిత అద్భుత ప్రతిభ కనబరచి ఈ పోటీలో మొదటి స్థానంలో నిలిచి 8,000/- నగదు పురస్కారం అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.పారమిత పాఠశాలల డైరెక్టర్లు ప్రసూన,రాకేష్,రశ్మిత,అనుకర్ రావు,వినోదరావు, హనుమంతరావు,టి.యస్సి.రమణ, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్,సమన్వయకర్తలు,ఉపాధ్యాయులు అభినందించారు.

# మధురనగర్ ప్రధాన రహదారిపై ఆటో,ఆర్టీసీ బస్సు ఢీ

### - అక్రమంగా తరలిస్తున్న 4వందల జిలెటిన్ స్టిక్స్ స్వాధీనం - ఆటో డ్రైవర్ పరార్
### - గంగాధర ఎస్సై వంశీకృష్ణ

**సూర్య గంగాధర**

కరీంనగర్ వైపు నుండి జగిత్యాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆటో ఢీ కొన్న సంఘటన గంగాధర మండలం మధురనగర్ ప్రధాన రహదారిపై గురువారం చోటుచేసుకున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. వివరాల ప్రకారంగా ఆర్టీసీ బస్సు, ఆటో (ఫేక్)నెంబర్ గల వాహనాలు గంగాధర మండలం మధురానగర్ ఎత్తుబోడ ప్రాంతం వద్ద ఢీకొన్నట్లు తెలిపారు. ఆర్టీసీ ముందు భాగంలో డామేజ్ అయినట్లు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ అక్కడ నుండి పారి పోయినట్లు తెలిపారు. బస్ డ్రైవర్ మెరుగు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని ఆటో డ్రైవర్పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి విచా



రణలో భాగంగా ఆటోను తనఖీ చేయగా ఆటోలో ఒక కాటన్ బాక్సో 2వందల జిలిటన్ స్టిక్స్, రెండు సంచులలో మరో 2వందల జిలెటిన్ స్టిక్స్ మొత్తం 4వందల జిలెటిన్ స్టిక్స్ ఉన్నా యి. వీటి విలువ సుమారు 8వేల రూపాయలు, వీటితో పాటు ఒక డీ కార్డు వైర్ బెండిల్ ఉన్నది. దీని



విలువ సుమారు 4వేల 5వందల రూపాయ లుపై మొత్తం ప్రేలుడు పదార్థాల విలువ 12 వేల, 5వందల రూపాయలు ఉన్నట్లు పేర్కొ న్నారు. అక్రమంగా అజాగ్రత్తగా ఎటువంటి అనుమతులు లేకుండా తర్లిస్తున్న గుర్తు తెలియని ఆటో డ్రైవర్పై కేసు నమోదు చేసుకొని సంబంధిత పదార్థాలను స్వాధీనపర్చుకోని భద్రపరిచి నట్లు తెలిపారు. ఇవి ఎక్కడనుండి వస్తున్నాయి ఎక్కడికి చేరవేస్తున్నారు దీనిలో ఎవరెవరు ఉన్నారు అనే విషయాల దిశగా దర్యాప్తు కొనసాగుతున్నది.

## అన్నారం హనుమాన్ ఆలయంలో చోరీ

**- ఆగని వరుస దొంగతనాలు**

**సూర్య-మానకొండూర్**



మానకొండూరు మండలం అన్నారం నాలుగు ఇండ్లలో ఇటీవల జరిగిన దొంగతనాలు మరవకముందే మళ్లీ ఇదే గ్రామంలో మరో దొంగతనాలు జరగడం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది.గ్రామ శివారులో గల శ్రీ వరాహ గట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. మానకొండూర్ సిఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం ఆలయానికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి తలుపులు తెరిచి ఉండడం చూసిన ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ పాలక మండలి సభ్యులకు సమాచారం అందించారు కాగా వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా హుండీ పగలగొట్టి అందులోని నగదు రూ.15 వేలు,10 తులాల వెండి చోరీకి గురైనట్లు గుర్తించారు. క్లూస్ టీం పోలీసులు పరిసరాలు పరిశీలించి వివరాలు సేకరించారు. ఆలయ ధర్మకర్త పోతర్ల ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## విజయవంతమైన ఫోటో స్టూడియోల బంద్

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ పట్టణంలో ఫోటో స్టూడియోల పెరిగిన పేపర్ ఇంకు,




ప్రింటింగ్ ధరలు పెరగడం వల్ల ఒకరోజు బంద్ు పాటించడం జరిగింది. దీనికి సహకరించిన ల్యాబ్ ఫోటో ఫ్రేమ్స్ అనుబంధ దుకాణాలు సహకరించడం జరిగింది. కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ వారే స్వచ్ఛందంగా దుకాణాలను మూసి వేయడం జరిగింది.పెరిగిన రేట్లు ఈరోజు నుండి అమలులోకి వస్తాయని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రధాన కార్యదర్శి లాడేరవి సలహాదారుడు కేదార్ రెడ్డి కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్ కొప్పుల కనకారావు నాగిశెట్టి రమేష్ ,వైస్ రఫీ, రాజ్, వేణు, మాటూరి రంజిత్, గాలిపల్లి ప్రవంతి, జిల్లా ప్రెసిడెంట్ తుమ్మ చందు భూమన్న పటేల్, మధుసూదన్ గౌడ్, ఫోటో,వీడియో గ్రాఫర్స్, ఆల్బమ్ డిజైనర్స్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం

**- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సుభాష్నగర్ మెయిన్



రోడ్డులో గల హనుమాన్ టెంపుల్ నుండి పాదయాత్ర ప్రారంభమై 1,2, 20,23 డివిజన్ల మీదుగా రెడ్డి గార్డెన్ వరకు కొనసాగింది.ఈ పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి వంద సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ అధ్యక్షుడిగా ఉండి స్వాతంత్ర్య పోరాటం చేసిన సంగతి ఈ తరానికి తెలుపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.డా.బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ పాదయాత్ర లో నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్,తాజా మాజీ కార్పొరేటర్ ఆర్ష కిరణ్మయి మల్లేశం,మెతుకు కాంతయ్య,అనిల్, అటెపు వేణు, లింగమూర్తి, జంగపెల్లి మల్లయ్య,కాశెట్టి శ్రీనివాస్, దామోదర్, గుండటి శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి సెంటర్ -1లో ప్రీ స్కూల్ మేళా

**సూర్య జమ్మికుంట రూరల్**



ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల జమ్మికుంట మండలంలోని మడిపల్లి అంగన్ వాడి సెంటర్-1లో ఏప్రిల్ మాసం సందర్భంగా సంవత్సరంలో మొత్తం అంగన్ వాడి సెంటర్ నందు జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాలు. ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల మానసిక, శారీరక నైపుణ్యాలను ప్రదర్శింపజేసి ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ ఇంగ్లీష్ మీడియం విద్యను బోధిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతామని అవగాహన కల్పించారు. పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల అభివృద్ధి నివేదిక కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శిరీష, అంగన్ వాడి టీచర్లు భోగ కరుణ, నమిండ్ల కవిత, గంగారావు తిరుపతమ్మ, అంగన్ వాడి ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి బిజెపి జిల్లా అధ్యక్షుని నివాళి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిజెపి నేత పైడిపల్లి శ్రీనివాస్ తల్లి లక్ష్మి బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి గురువారం తమ బిజెపి నేతలతో చేరుకొని మృతురాలి పార్థివ దేహంపై పూలమాలతో నివాళులు అర్పిం



చారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నేతలు ఉడుత కుమార్, బలవేని కుమార్, తిప్పని సమ్మయ్య, హరీష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఓదెలు, అరవింద్, గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్,సంపత్,మహేందర్,సదానందం పాల్గొన్నారు.

# పల్లెల్లో కిష్కింద కాండ..

## - కోతులతో జనం పరేషాన్.. - ఇళ్లలోకి చొరబడి దాడులు చేస్తున్న వైనం..
## - నియంత్రణ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

**సూర్య గంభీరావుపేట**

అడవుల్లో ఉండాల్సిన కోతులు గ్రామాల్లో చేరి గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి. గంభీరావుపేట మండలంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది. మండలంలోని ఏ గ్రామంలో చూసిన గుంపులు



గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. కోతులు ఇల్లు రోడ్ల వెంబడి విచ్చలవిడిగా తిరుగుతూ వృద్ధులు పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇళ్లల్లో ఏవైనా వస్తువులు పెడితే క్షణాల్లో మాయం చేస్తున్నాయి. కూరగాయలు పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోడ్ల వెంబడి చిన్నపిల్లలు వెళ్లాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. కిరాణా షాపు వాళ్లు వస్తువులు చిందర వందర చేయడంతో చాలాచోట్ల రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకున్నారు. రైతులకు కోతులు కంటిమీద



కునుకు లేకుండా చేస్తున్నాయి. కూరగాయలు మామిడి జామ తోటలు ధ్వంసం చేసి తీవ్ర నష్టాన్ని మిగుల్చుతున్నాయి. కోతుల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య ధర్మపురి:**

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.



వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓపి లను చూస్తున్నారని ఆరాతీశారు. ఆరోగ్య మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్ష లను



థైరాయిడ్ క్యాన్సర్ ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారు, ఎన్ని చేస్తున్నారని డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండు కోట్లతో ఆసుపత్రి పైన నిర్మిస్తున్న భవనం పనులను 70% పూర్తయి, మిగిలిన 30% పనులను వేగవంతంగా రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి ఎప్పటికప్పుడు శానిటైజర్ చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధు సుధన్, ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎంపీడీవో, డిసి హెచ్ఎస్ రామకృష్ణ, హెల్త్ సూపర్ డెంట్ రవి, కాంట్రాక్టు సైట్ ఇంజనీర్ శ్రీకాంత్, ఆస్పత్రి సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూముల సర్వే తో ఆక్రమణదారుల్లో గుబులు

**సూర్య పాలకుర్తి.**

మండలంలో గత15 రోజుల నుండి రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న ప్రభుత్వ భూముల సర్వే తో అక్రమనదారుల గుండెల్లో గుబులు పట్టుకుంది. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు అన్ని మండలాల్లో ప్రభుత్వ భూముల సర్వే జోరుగా సాగుతుంది ఇందులో భాగంగానే పాలకుర్తి మండలం లో కూడా ఈ సర్వే జోరుగా సాగుతుంది. తహసిల్దార్ జ్యోతి నేతృత్వంలో రెవెన్యూ అధికారుల బృందం గ్రామలవారిగా సమస్య ఆత్మక ప్రాంతాలవారీగా భూముల సర్వేను చే పట్టారు. మండలంలో ని కొన్ని గ్రామాలలో ప్రభుత్వ భూమిని కొంతమంది అప్పనంగా ఆక్రమించుకున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. కొంతమంది అక్క భవనాలను కొన్ని వాణిజ్య సముదాయాలను నిర్మించుకొని ఎదేచ్ఛగా తమ అవసరాలకు వాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ భూములు అన్నిటిని గుర్తించి క్రమబద్ధీకరిం చేందుకు రెవెన్యూ అధికారులు నడుం బిగించారు. తాసిల్దార్ జ్యోతి ఇతర పనుల్లో తల మునుకలై ఉన్నప్పటికీ ఈ భూముల సర్వేకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే ధర్మారం ఎక్స్ రోడ్డు, కన్నాల బోడ గుట్ట ప్రాంతంలో అలాగే బసంత నగర్ విమానాశ్రయం ప్రాంతంలో సర్వే నిర్వహించారు. సర్వే నిర్వహించడంతోపాటు ప్రభుత్వ భూములు అంటూ సూచికలు ఏర్పాటు చేస్తూ అధికారులు ముందుకు కదులుత౦న్నారు. ప్రభుత్వ భూములు ఎవ్వరు కూడా కబ్జాకు పాల్పడ్డ చట్టరీత్యా



చర్యలు తీసుకుం టామంటూ హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలో 10 రెవెన్యూ గ్రామాలు ఉండడంతో ఈ అన్ని గ్రామాల్లో కూడా భూముల సర్వేను చేపట్టాలని ఆలోచనతో అధికారులు ముందుకు సాగుతున్నారు. గతంలో ఇలాంటి సర్వేలు ఏవి లేకపోవడంతో కబ్జాదారులు చాలా చోట్ల భూములను కబ్జా కు పాల్పడినట్టు అధికారుల వద్ద ఫిర్యాదులు ఉన్నాయి. అయితే ఈ వ్యవహారం అక్రమనదారుల్లో ఆందోళన కలిగిస్తుంది. కొంతమంది పక్క భవనాలు నిర్వహి ంచుకో వడం కొంతమంది కబ్జా చేసిన స్థలాలను అమ్ముకోవడం వంటి చర్యలకు పాల్పడ్డ దాఖలాలు ఉండడంతో వారి ఈ వ్యవహారం మింగుడు పడటం లేదు. ఈ ప్రభుత్వ భూముల సర్వే ఎటు దారితీస్తుందోనని వారు సతమతమవుతున్నట్టు సమాచారం. కొంతమంది అయితే తమ పట్టా భూములను అనుకొని ఉన్న ప్రభుత్వ భూములను కూడా కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యవహారాలకు కూడా పాల్పడినట్టు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో అసైన్మెంట్ కమిటీ లేకపోవడంతో చాలామంది దొడ్డిదారిన పట్టాలు పొందిన సందర్భాలు ఉన్నాయని ఈ నేపథ్యంలో గుసగుసలు వినబడుతున్నాయి. మండలాలు ఏర్పడ్డ తర్వాత భూములకు ధరలు కూడా పెరగడంతో కబ్జాదారులు ప్రభుత్వ భూముల పై కన్నేసి కబ్జాకు పాల్పడ్డా దాఖలాలు ఉన్నాయనే ఆరోపణలు కూడా లేకపోలేదు. ఈ సర్వేలో వ్యవసాయతర భూముల వివరాలు సాగు భూముల వివరాలు కూడా అధికారులు సేకరిస్తున్నారు. సాహసోపేతమైన ఈ భూముల సర్వేకు రెవెన్యూ అధికారులు శ్రీకారం చుట్టడం పట్ల చాలా చోట్ల హర్షం వ్యక్తం అవుతుండగా కబ్జాదారులకు మాత్రం మింగుడు పడటం లేదు.



# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### - అపెరల్ పార్క్ లో యూనిట్ లో ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్‌లో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభోత్సవానికి వస్తున్న మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ఇన్చార్జి మంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు రానున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం అపెరల్ పార్క్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ ,సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, అధికారులతో కలిసి ఆది శ్రీనివాస్ మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రులు అప్ పెరల్ పార్కులోనే టెక్స్ పోర్ట్ యూనిట్ ను ప్రారంభిస్తారని వెల్లడించారు. మంత్రుల రాక సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.



# చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా
## శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### - కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 12వ తేదీ శనివారం నాడు కరీంనగర్‌లో నిర్వహించనున్న శ్రీ వీరహన ుమాన్ విజయ యాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఏర్పాట్లు చేయనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ



సందర్భంగా పోలీస్ కమీషనర్, టౌన్ ఏసీపీ కార్యాలయంలో గురువారం నాడు డివిజన్‌లోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. శోభాయాత్ర సంద ర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ యాత్ర కరీంనగర్లోని వైశ్య భవన్ ప్రక్కన గల రామాలయం నుండి ప్రారంభమై రాజీవ్ చౌక్ , టవర్ సర్కిల్ , గంజ్ రోడ్ , రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా , కమాన్ రోడ్ మీదుగా , బస్టాండ్ , తెలంగాణ చౌక్ , ఐబీ చౌరస్తా , కోర్ట్ చౌరస్తా , మంచిర్యాల చౌరస్తా , గాంధీ స్టాట్యూ తిరిగి రామాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. దాదాపు ఆరు కిలోమీటర్ల మేర నిర్వహించు ఈ యాత్రకు 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పోలీసు కమీషనర్ తెలిపారు. బందోబస్తులో భాగంగా స్టాటిక్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ , మొబైల్ పెట్రోలింగ్ , అవసరమైన చోట రూఫ్ టాప్ లతో పాటు సున్నితమైన ప్రాంతాల్లో పికెట్ లు కూడా ఏర్పాటు చేస్తున్నామని కమీషనర్ తెలిపారు. ఈ యాత్రలో సీసీ కెమెరాల పర్యవేక్షణ తో పాటు పోలీసు డ్రోన్ లను వాడనున్నామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ రద్దీ వుండే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు దారి మల్లింపు చర్యలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. యాత్ర నిర్వహించు మార్గం అంతా పోలీసు కమీషనర్ గురువారంనాడు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్ తో పాటు అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, ఏసీపీ లు వెంకటస్వామి టౌన్ , యాదగిరిస్వామి ట్రాఫిక్ , టౌన్ ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ , సృజన్ రెడ్డి , జాన్ రెడ్డి , ఖరీముల్లాఖాన్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం విప్లవాత్మకం...

- పేదల మనసులో స్థానం సంపాదించిన రాష్ట్ర ప్రభుత్వం - పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం
- సన్నాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం - పేదలంతా వినియోగించుకోవాలి
- మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ
- సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో కలెక్టర్, ఎమ్మెల్యే భోజనం

సూర్య కరీంనగర్ ప్రతినిధి/శంకరపట్నం

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం అమలు చేయడం విప్లవాత్మకమని మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో గురువారం సన్న బియ్యం లబ్దిదారుడు చలిగంటి గణేష్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం



సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని, ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందించి తీరుతామని, పేద ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి వినూత్నంగా ఆలోచన చేసి సన్నబియ్యం పథకాన్ని అమలు చేయడంతో పేద ప్రజల మనసును దోచుకున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, సన్నాలు ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. రైతులు సన్నాల సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని, అందులో భాగమే సన్న బియ్యం పంపిణీ పథకమని తెలిపారు. జిల్లా ప్రజలంతా సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్న బియ్యం లబ్ధిదారుడు చలిగంటి గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే, కలెక్టర్ కు తమ ఇంట్లో భోజనం వడ్డించడం వారితో పాటు భోజనం చేయడం చెప్పలేని ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ఇంతకుముందు ఆర్థికంగా ఉన్నవారు మాత్రమే తినే సన్నబియ్యం తమ లాంటి పేదవారు తింటున్నారని తెలిపారు. ఇప్పుడు దుకాణాల్లో కొనుగోలు చేయకుండానే రేషన్ షాప్ ల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు చలిగంటి గణేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నూతన వస్త్రాలు అందించారు.

## బీ.ఆర్.ఎస్ పార్టీ 25వ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి

- కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది
- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య

సూర్య చిగురుమామిడి.

చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. ఈనెల 27న హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎలుకతుర్తి లో జరిగే బీ ఆర్.ఎస్ పార్టీ 25వ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని, ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని బీ ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మామిడి అంజయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిళ్ళు ,నిధులు,నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 25ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేశారని, మిలియన్ మార్చ్,సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిందని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ ఎస్, బీఆర్ఎస్గా ఆవిర్భవించిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు




అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతు లకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత విఆర్ఎస్ పార్టీది అన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్దన్నారు. ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశా నిర్దేశం చేయనున్నారని, ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు. మండలంలోని 17 గ్రామాల నుండి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని, అందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు సైనికుల్ల పని చేయాలని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో రజతోత్సవ మహాసభ నిర్వహించడం సంతోషంగా ఉందని,మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన స్వచ్ఛందంగా తరలివస్తామని కార్య కర్తలు స్పష్టం చేశారు. ఎన్నికల్లో 420హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సంవత్సరన్న కాలంలోనే చాలా వ్యతిరేకత ఏర్పడిందని,రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,మాజీఎంపీపీ కొత్త వినీత రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మాజీ వైస్ఎంపీపీ ఆకవరం భవాని,బిఆర్ఎస్ పార్టీ మాజీమండల అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి,మాజీ సర్పంచ్ లు సన్నిల్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్, నాయకులు పెద్దపల్లి అరుణ్, బెజ్జంకి రాంబాబు, ముక్కెర సదానందం, పెనుకుల తిరుపతి, ఆకవరం శివప్రసాద్,పెసరి రాజేశం,గ్రామ శాఖల అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈ నెల 19నుండి గ్రామ పంచాయతి కార్మికుల సమ్మె

- ఎంపీడీవో కి నోటీస్ అందజేసిన కార్మికులు

సూర్య వీర్నపల్లి

వీర్నపల్లి మండలం మండల పరిషత్ కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్ యూనియన్ సీఐటీయూ అధ్వర్యంలో గ్రామ పంచాయతి కార్మికులు సమస్యలు పరిష్కారం కొరకై ఈ నెల 19 నుంచి సమ్మె చేసామని ఇంచార్జి ఎంపీడీఓ వాజిద్ కు గురువారం నోటీసు అందించారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా నాయకులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ట్రెజర్లో 2025 జూలై నుంచి డిసెంబర్ వరకు బకాయి వేతనాలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు పరిష్కారనీకై రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె వెళ్ళుతామని అన్నారు. ఈ



కార్యక్రమంలో మండలం అధ్యక్షులు న్యాత నర్సయ్య,కార్యదర్శి వినీత్, నాయకులు నర్సవ్వ,పూజా నాగేష్ శ్రీను సురేష్, తిరుపతి పాల్గొన్నారు.

## కాట్రపల్లిలో పోషణ పక్వాడా, ప్రీ స్కూల్ మేళా

సూర్య, హుజురాబాద్ రూరల్



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం పోషణ్ పక్వాడా, ప్రీ స్కూల్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిడిపిఓ సుగుణ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పై అవగాహన ఉండాలని అన్నారు. బిడ్డ తల్లి కడుపులో పడినప్పటికి మొదలుకొని బిడ్డ పుట్టి రెండవ పుట్టినరోజు నిండే వరకు మొదటి 1000 రోజులు జీవితంలో అతి ముఖ్యమైనదని, గర్భిణి అయినప్పటి నుండి అందుబాటులో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, పాలు, ఎగ్స్, పండ్లు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని, బిడ్డ పుట్టిన అరగంట లోపే ముర్రు పాలు పట్టి ఇవ్వాలని, బిడ్డకు ఆరు నెలలు నిండగానే తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలుపెట్టాలని అన్నారు. బిడ్డ వయసు పెరుగుతున్న కొద్ధి ఆహారం మోతాదు పెంచుతూ రెండు సంవత్సరములు వచ్చే వరకు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. డిసిపిఓ పర్విన్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, వాటి వల్ల జరిగే నష్టాలు తెలుసుకోవాలని అన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రాజశ్రీ, పంచాయితీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేర్ నాగరాజు, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ సంపత్, రమేష్, రోహిణి, అంగన్ వాడి టీచర్ సుజాత, మమత, శిరీష ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## లాడ్జి యజమానులు నియమ, నిబంధనలు పాటించాలి

- వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

సూర్య, వేములవాడ



వేములవాడ పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్లో వేములవాడ పట్టణ పరిధిలోకి లాడ్జి యజమానులతో గురువారం వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సమావేశం నిర్వహించారు. లాడ్జిలలో ఉండటానికి వచ్చిన వారి భద్రత దృష్ట్యా తీసుకోవాలసిన చర్యలపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ లాడ్జిలలో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, పోలీస్ శాఖ లాడ్జిలలో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు,ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోవాలని, లాడ్జిలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల బిటిఎఫ్ అధ్యక్షులు గా తేలు వనరాజ్

సూర్య, ఇల్లంతకుంట





ఇల్లంతకుంట మండలం బహుజన టీచర్స్ ఫెడరేషన్ (బిటిఎఫ్) మండల శాఖ అధ్యక్షునిగా గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తేలు వన రాజ్, మండల ప్రధాన కార్యదర్శిగా రామోజీపేట పాఠశాలలో ఏస్ జి టి ఉపాధ్యాయుడు అడెపు సంపత్ కుమార్లు పలువురు ఉపాధ్యాయులను నియమించినట్లు సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కుమ్మరి మల్లేశం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రోల్ల రాజలింగం గురువారం ప్రకటనలో తెలిపారు. వీరి నియమాంకం పట్ల కొమ్ము రమేష్ రాష్ట్ర అధ్యక్షులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి రాష్ట్ర శాఖ పక్షాన అభినందనలు తెలిపారు. నూతనంగా నియామకం కాబడిన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండలంలో బిటిఎఫ్ సంఘం ను మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్తామని రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ సహకారంతో మండలంలోని ఉపాధ్యాయ సమస్యలు మా దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తార మార్గం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో కాలయాపన వద్దు

## - బీసీ సాధికారిత సంఘం నేత పోలాస నరేందర్

**సూర్య, వేములవాడ**

బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో కాలయాపన చెయ్యొద్దని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లుల పరిస్థితి ఏమిటి వాటి ఆమోదానికి మోక్షం ఎప్పుడని ప్రశ్నించారు.బిల్లుల అమలు అధికారం ఏ ప్రభుత్వం పరిధిలో ఉందో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్ల బిల్లులు చట్టబద్ధంగా అమలయ్యేంత వరకు బీసీలు రాజకీయాలకు అతీతంగా పోరాడుతూనే ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీలోబీసీలకు 42 శాతం స్థానిక సంస్థలలో, విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వం ఆమోధంకై పంపించిన రిజర్వేషన్ బిల్లులకు త్వరగా మోక్షం లభించుటకు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను కోరారు. రాష్ట్ర ఉభయసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లులు గవర్నర్ ఆమోదంతో పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని, రాష్ట్ర గవర్నర్ గారి ఆమోదం లేకుండా పార్లమెంట్లో ప్రవేశ పెట్టరాధని,



బీసీ రిజర్వేషన్ బిల్లులు చర్చకు రావని, చట్టబద్ధంగా, సంపూర్ణంగా ఆమోదం పొంద డం అసాధ్యమని, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో ఈ బిల్లులను చేర్చడం సాధ్యపడదని పలు రాజకీయ పార్టీల రాష్ట్ర నేతలు బాహాటంగా పత్రికల ద్వార ప్రకటనలు చేస్తున్నారని,గవర్నర్ గారు ఆమోదం తెలిపార,లేదా అన్న విషయాన్ని తేల్చి చెప్పాలని పేర్కొన్నారు.మరికొంతమంది రాష్ట్ర పార్టీల నేతలు బీసీ రిజర్వేషన్ల బిల్లులు అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉన్నదనీ, పార్లమెం ట్ ఆమోదం గాని, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బిల్లులను చేర్చాల్సిన అవసరం లేదని స్పష్టంగా ప్రకటనలు చేస్తున్నారని,అసలు బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం ఏ ప్రభుత్వం పరిధిలో ఉన్నదో చేల్చి చెప్పాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను బీసీ సంఘాల పక్షాన నరేందర్ కోరారు.రాష్ట్ర వివిధ పార్టీల నేతల బిన్న అభిప్రాయాలలో, బిన్న ప్రకటనలలో ఏది సత్యమో, ఏది సత్యమో తెలియక బీసీ సంఘాలు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారని, పార్లమెంట్ ఉభయ సభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లులు చర్చకు రాకుండానే నిరవధికంగా వాయిద పడడం, మళ్ళీ వానాకాలం పార్లమెంట్ సమావేశాలు జరిగేంతవరకు బీసీ రిజర్వేషన్ బిల్లులు పెండింగ్లో ఉండడం చాల బాధాకరమని నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు.ఏది ఏమైనప్పటికి బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం దిశన అడుగులు వేయాలని, రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా, చిత్త శుద్ధితో కృషి చేయాలని, తెలంగాణ వాదం లాగ, బీసీ వాదాన్ని బలోపేతం చేయడానికి ఉద్యమించాలని, బీసీ రిజర్వేషన్లు చట్ట బద్ధంగా, శాస్త్రీయంగా, సంపూర్ణంగా అమలు జరిగేంతవరకు బీసీ సం మీఘాలు శ్రమిస్తూనే ఉండాలని బీసీ సంఘాలను నరేందర్ కోరారు.

# సింహ గర్జనపై వ్యతిరేఖత....

**సూర్య,వేములవాడ**

సింహ గర్జనను నిర్వహించుటకై సన్నాహక సమావేశమును ఈనెల 13వ తేదీన నిర్వహిస్తున్నారు. కొండ దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సమావేశమును వేములవాడ నియోజక వర్గ మున్నూరు కాపు కుల బాంధవులు ముక్తకంఠంతో తీవ్రంగావ్యతిరేకిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రమున్నూరు కాపు అపెక్స్ కమిటీ చైర్మన్ ఆది శ్రీనివాస్ కి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించడం సరైనది కాదని మండి పడుతున్నారు. వేములవాడ పట్టణంలో మున్నూరు కాపు కుల బంధువుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ మున్నూరుకాపు కుల సంఘ సభ్యులు కుల బాంధవులు, కుల పెద్దలు, నాయకులు ఇట్టి సమావేశానికి హాజరై, సింహగర్జన



పట్ల తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండ దేవయ్య మున్నూరు కాపు కులానికి కట్టుబడి ఉండి ఏ ప్రభుత్వం ద్వారా అయినా కులానికి, ప్రభుత్వానికి వారధి లాగా ఉంటూ సామాజిక సేవలు అందించేలాగా ప్రవర్తన ఉండాలని సూచనలు చేస్తున్నారు. కొన్ని కార్యక్రమాలు నచ్చిన వ్యక్తులతో నిర్ణయం తీసుకోవడం సరైనది కాదంటూ, సింహగర్జన లాంటి సమావేశాలు నిర్వహించడం కూడా సరైనది కాదని కుల పెద్దలు తెలియజేశారు. ఇప్పటికైనా మీరు కులం పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లయితే కుల బంధువుల అందరికీ న్యాయం జరిగే విధంగా విధంగా కృషి చేయాలని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో కుల పెద్దలు, కుల సంఘం నాయకులు, వేములవాడ పట్టణ సంఘం అధ్యక్షులు బింగి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, తూర్పు సంఘం అధ్యక్షులు కూరగాయల కొమరయ్య, కార్యవర్గ సభ్యులు పటేల్ సంఘం అధ్యక్షులు సార శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కుల పెద్దలు నామాల పోచెట్టి, నామాల లక్ష్మీరాజం, బింగి మహేష్, పుల్కం రాజు, చిలుక రమేష్, గోపు బాలరాజు, రైకనపేట క్రాంతి ఎర్రం రాజు, చెరుకు శంకర్, కోయినేని బాలయ్య, తోటరాజు, కూరగాయల ఆగయ్య, విద్యాసాగర్, ఎర్రం ఆగయ్య, సాయిని అంజయ్య, గోలి తిరుపతి, గురువయ్య కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ పూర్తిస్థాయి పట్టణ కమిటీ ఏర్పాటు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ పూర్తిస్థాయి కమిటీని అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన గురువారం నియమించారు. పట్టణ ఉపాధ్యక్షుడిగా మెరుగు లక్ష్మణ్, కొన్నాల రఘుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శిగా బోనాల శివ, కార్యదర్శిగా చిక్కుడు మల్లేశం, జవ్వాజి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా ముదాంశంకర్, ఏదుల అశోక్ లను నియమించారు. కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షునిగా మామిండ్ల లక్ష్మీరాజ్యం, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల సాయి కుమార్, కార్యదర్శిగా నాగుల హరీష్, చిలువేరి పరుశరాములు, ఉపాధ్యక్షులుగా తడక రాజు, సగ్గు రాహుల్ నియామకమయ్యారు. యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా బారాజు రంజిత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బుర్ర మనీష్ గౌడ్, కోశాధికారిగా డొక్కా రాజులను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ నాయకులు పిన్నింటి హనుమాన్లు, గుడిసె మనోజ్, రేగుల రాజ్ కుమార్ అన్నం నరసయ్య, కీసరి యశ్వంత్, రేగుల శ్రీకాంత్, ఆర్ఎంపి వెంకన్, నగేష్, నామాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ కార్యదర్శిగా చిక్కుడు మల్లేశం

**సూర్య, వేములవాడ**



భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ శాఖ కార్యదర్శిగా పార్టీ సీనియర్ నాయకుడు చిక్కుడు మల్లేశం నియామకయ్యారు. ఈ సందర్భంగా గురువారం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీకి చిక్కుడు మల్లేశం చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.విశ్వసనీయత,విలువలు గల కార్యకర్తగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ మల్లేశం నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని అభినందించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి వారిని గౌరవిస్తామని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. తదనంతరం మల్లేశం మాట్లాడుతూ పార్టీకి తాను చేస్తున్న సేవలు గుర్తించి పట్టణ శాఖ కార్యదర్శిగా తనను నియమించినందుకు పార్టీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. వేములవాడలో బీజేపీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# సిపిఎం ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే మనదేశంలో మాత్రం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మోషం రమేష్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరల్ని నిరసిస్తూ సిరిసిల్ల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఖాళీ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజలపై ఎలాంటి భారం మోపమని చెప్పి మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరను పెంచుతూ కార్పొరేట్ శక్తులకు కార్పెట్ వేస్తున్నాయని ఆరోపించారు.ఆదాని అంబానీ ఆస్తులు పెంచేందుకు మోడీ సర్కార్ మరోసారి నిరుపేదలపై భారం మోపిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు దగుతుంటే ఇక్కడ మాత్రం రోజురోజుకు పెంచుతున్నారని అన్నారు.ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం కళ్ళు తెరిచి పెంచిన ధరలను తగ్గించాలని రమేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఏగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, గురిజాల శ్రీధర్, సిపిఎం నాయకులు నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం,బెజుగం సురేష్, గుండు రమేష్, గోవిందు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో జై బాపు..జై భీమ్..జై సంవిధాన్

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమాన్ని పలు వార్డులలో నిర్వహించారు.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఈరోజు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 15,27,13 వార్డులలో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర చేపట్టారు.గల్లి గల్లి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్ని ప్రజలకు వివరిస్తూ ర్యాలీ సాగింది. అనంతరం కార్యక్రమా ఇంచార్జ్ అవేజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేకపోతున్నామని అయినప్పటికీ అకొంటిత దీక్షతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేస్తున్నాడని అన్నారు.ఇక్కడి నేత కార్మికులను ఆదుకునే దిశగా చీరల ఆర్డర్లను ఇస్తున్నారని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రాహుల్ గాంధీ తలపెట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకులూరి బాలరాజు,సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, చొప్పదండి ప్రకాష్,గడ్డం నరసయ్య,కత్తెర దేవదాస్, కల్లూరి చందన,నేరెళ్ల శైలజ శ్రీకాంత్,సూర దేవరాజు, మ్యాన ప్రసాద్ పాల్గొన్నారు.

# పోషక ఆహారంపై అవగాహన

**సూర్య రుద్రంగి**



పోషణ పక్వడ్, పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం రుద్రంగి మండలం దేగావత్ తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు, గర్భవతులకు అంగన్వాడీ ఉపాధ్యాయులతో కలిసి ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అందుతుందన్నారు. పోషక ఆహారం యొక్క ప్రాముఖ్యత, గర్భిణీ మహిళల రక్తహీనత, పెరుగుదల, తల్లులు, పిల్లలలోని పోషక ఆహారంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు నీల, ఆరుణలతో పాటు గర్భవతులు, 6 నెలల పిల్లల తల్లులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# రోడ్డుకి అడ్డంగా పడిన చెట్లని తొలగించిన బ్లూ కోల్ట్ సిబ్బంది

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామ శివారులో నిన్న రాత్రి గాలి, వానకు కూలిన చెట్లు రోడ్డుకి అడ్డంగా పడటంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది అని గుర్తించిన బ్లూ కోల్ట్ సిబ్బంది శ్రీనివాస్, మల్లేశంలు వెంటనే అప్రమత్తం అయి స్థానిక ప్రజలతో కలిసి చెట్లను తొలగించి ప్రమాదం జరగకుండా చూడటంతో స్థానిక ప్రజలు, వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ మారుతీ బ్లూ కోల్ట్ సిబ్బందిని అభినందించారు.

# ప్రతీ ఒక్క గులాబీ సైనికుడు కదలాలె

**- 25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయండి**

**- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**సూర్య-గోదావరిఖని**




తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ.. తెలంగాణను సాధించిన పార్టీ.. పదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ.. తెలంగాణ రాష్ట్ర సమితి, ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి త్వరలో రజతోత్సవ సంవత్సరంలోకి అడుగిడబోతున్న శుభ సందర్భంలో నిర్వహించబోయే రజతోత్సవ ఆవిర్భావ వేడుకలకు ప్రతీ ఒక్క గులాబీ సైనికుడు కదలాలే అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా బుధవారం రాత్రి పట్టణంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్ లో రామగుండం నియోజకవర్గం పార్టీ ముఖ్యనేతలతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ 2001, ఏప్రిల్ 27న తెలంగాణ అస్తిత్వ పతాకగా పురుడుపోసుకున్న పార్టీ.. ఏప్రిల్ 27, 2025 నాటికి ఇరవై నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని 25వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీ రజతోత్సవ ఆవిర్భావ ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ హై కమాండ్ భావిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సుదీర్ఘ పోరాట ప్రయాణం, ఉద్యమఘట్టాలు, మరపు రాని సమరశీల అంశాలను పార్టీ శ్రేణులు, ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సంరంభాన్ని అద్వితీయంగా ప్రారంభించి ముందుకు సాగాలని పార్టీ అధినాయకత్వం భావిస్తున్నట్లు వివరించారు. ఎన్నో అవమానాలు.. మరెన్నో అవహేళనలు.. అన్నిటినీ అధిగమించి.. తొలి సిఎం కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రాన్ని సాధించి... 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి సగర్వంగా నిలిపింది గులాబీ జెండా అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి, ప్రజలను కదిలించి ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని, అధికారం కోల్పోయినా ప్రజల వెంటనే ఉంటోందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజలను ఏనాడు పట్టించుకోకుండా ఉండలేదన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి 25వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకు రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు వేలాదిగా తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి, నడిపెల్లి మురళీధర్ రావు, పెంట రాజేష్, జె.వి.రాజు, గోపు ఐలయ్య యాదవ్, పాముకుంట్ల భాస్కర్, రమణారెడ్డి, కల్వచర్ల కృష్ణ వేణి, రాకం వేణు, కుమ్మరి శ్రీనివాస్, జనగాన కవిత, సరోజినీ, అచ్చే వేణు, నూతి తిరుపతి, చెలకలపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, జక్కుల తిరుపతి, మేతుకు దేవరాజు, ముద్దసాని సంధ్యా రెడ్డి, గుంపుల లక్ష్మి, ఇరుగురాళ్ల శ్రావణ్ తదితరులతోపాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆలయకమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌ను శలువతో ఘనంగా సత్కరించారు.

## నువ్వు పంట సాగు రైతుకు అదనపు లాభం

**- జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా.కె. మదన్ మోహన్ రెడ్డి**

**సూర్య, ఇల్లంతకుంట.**


మండలంలోని పొత్తూరు గ్రామంలో కరీంనగర్ జిల్లా ఏరువాక ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారితో కలిసి ప్రత్తి తరువాత నువ్వు సాగు పై క్షేత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డా.కె.మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వానకాలం సాగు చేసే ప్రత్తి పంట కాలాన్ని పొడిగించకుండా ప్రత్తి పంటను తీసేసిన తరువాత నువ్వులపంట తో మెరుగైన జడ కాతతో అధిక దిగుబడినిచ్చే రకమైన జగిత్యాల తిల్ 1 (జె సి ఎస్ 1020)ని సాగు చేయడం వలన రైతులకు మరింత లాభం చేకూరుతుందని తెలిపారు. అలాగే ప్రత్తి పంటను పొడిగించకుండా ముందు తీసివేయడం వలన గులాబీ రంగు పురుగు ఉధృతి కూడా తగ్గుతుందని తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం రైతులు పంటలు కోసిన తరువాత పంట వ్యర్థాలను తగలబెట్టవద్దని,పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని రైతులకు తెలిపారు. పంట వ్యర్థాల యాజమాన్యంలో వరిలో మల్చర్ ప్రతిలో బయో శ్రెడ్డర్ వినియోగం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారిని లలిత,ఉత్తమ రైతులు కరుణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# కులమత విధ్వంశాలను సృష్టిస్తున్న బిజెపికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి

**- రాజ్యాంగ పరిరక్షణప్రతి పౌరుడి బాధ్యత**

**- ఆశిరెడ్డి పల్లె రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో చందుర్తి కాంగ్రెస్ శ్రేణులు**

**సూర్యచందుర్తి**




కేంద్రంలో బిజెపి ప్రభుత్వము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలన్న దురుద్దేశంతో కుల మత విధ్వంసాలను సృష్టిస్తూ ప్రజలను రెచ్చగొడుతున్న బిజెపికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని చందుర్తి మండలం ఆసిరెడ్డి పల్లె గ్రామంలో గురువారం చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో చందుర్తి మండల కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చందుర్తి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి పౌరునిపై ఉన్నదని రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ అధినాయకత్వం రాహుల్ గాంధీ ఆలోచన విధానానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రథసారథి మహేష్ గౌడ్ల ఆదేశానుసారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు తెలుపుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సంకల్పంతో గాంధీ చేపట్టిన శాంతియుత మార్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టే ప్రభాకర్, బీమరాజు కనకరాజు,ఏ యం సి ఉపాధ్యక్షులు బొజ్జ మల్లేశం, మండల నాయకులు వేల్పుల దేవస్వామి, తిప్పని నర్సయ్య,బొడ్డు శంకర్, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇమినైజేషన్ కంపెయిన్‌పై మండల అధికారులతో సమావేశము


**సూర్య, బోయినపల్లి**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషల్ ఇమినైజేషన్ కంపెయిన్‌పై మండల అధికారులతో సమావేశము నిర్వహించరు. ఈ సందర్భంగా మండలం వైద్య అధికారి డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు లోపు పిల్లలలో వ్యాధి నిరోధక టీకాలు మిస్సయిన పిల్లలకు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన, ఇటుక బట్టి లలో ఉన్న పిల్లలు, వివిధ కారణాల చేత టీకాలు వేయంచని పిల్లలందరికి ఏప్రిల్ 21 నుండి 28 వరకు, మే నెలయందు 21 నుండి 28 వరకు, జూన్ నెలలో 23 నుండి 30 వరకు స్పెషల్ వాక్సినేషన్ కంపెయిన్ కార్యక్రమంలొ టీకాలు వేయగలమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ వినోద్, మండల తాసిల్దార్ నారాయణ రెడ్డి ,ఎంపీడీవో జయశీల, డాక్టర్ విన్నుతన, డాక్టర్ శిరీష, మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ శశి కుమార్, హేమలత అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల పాల్గొన్నారు.

## పేద కళాకారుడికి మాజీ సర్పంచ్ జిత్తు ఆర్థిక సహాయాన్ని అందజేత

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని ముస్కానిపేట గ్రామానికి చెందిన తునికి తిరుపతి కవి రచయిత కళాకారుడికి పెద్ద లింగాపూర్ తాజా మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్ ఆర్థిక సహాయంగా 5000 వేలతో పాటు శాలువ కప్పి సన్మానం చేశారు. కళా రంగంపై ఉన్న ఆశతో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కవితలు, పాటలు, వ్యాసాలు, ఏకాపాత్రభినయాలు చేసి రాష్ట్ర జాతీయ, స్థాయిలో నంది అవార్డులు డాక్టరేట్ అవార్డులు తీసుకున్న సందర్భంగా అందజేశారు. ఇతర రాష్టా్రల సభ సమావేశాలకు వెళ్లాలంటే రవాణా ఖర్చులు లేక ఇబ్బందిగా ఉంది, అనగానే రవాణా ఖర్చులకై,అదే విదంగా పెద్దలింగాపూర్ మాజీ ఉప సర్పంచ్ రేగుల బిక్షపతి 1,100 లను తునికి తిరుపతి అందజేశాడు.ఆర్థిక సహాయం అందజేసిన జితెందర్ గౌడ్,రేగుల బిక్షపతిలకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గన్నరం నర్సయ్య, నాయకులు తదితరులు వున్నారు.

## బీజేపీ సీనియర్ నేతలకు సన్మానం

**సూర్య, వేములవాడ**



వేములవాడపట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎమర్జెన్సీ సమయం నుండి బిజెపి కార్యకర్తలుగా ఎన్నో సేవలు అందించిన కర సేవకులుగా ఉన్నటువంటి సీనియర్ నాయకులను గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో కరసేవకులుగా ఉండి చేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. వారు వేసిన బాటల్లోనే పార్టీ ఈ స్థాయి దాకా రావడానికి దోహదమయిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆవిర్భావం నుండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ పార్టీ ఉన్నతికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కరసేవకుడైన వెంకన్న ఆచార్య తెగువ ఈనాటికీ గుర్తుండిపోయిందన్నారు. కనికరపు రాజయ్య, చందనం వెంకటస్వామిలను సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించిన మాజీ ఎంపీటీసీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మాజీ ఎంపీటీసీ-2 బోనాల వెంకటస్వామి గురువారం ఇంటి పన్ను చెల్లించారు. దాదాపుగా 13 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో సకాలంలో రావాల్సిన నిధులు రాక జరగాల్సిన పనులు జరుగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అందుకే మన వంతు బాధ్యతగా ఇంటి పన్ను సకాలంలో చెల్లించడం జరిగిందని, ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని మాజీ ఎంపీటీసీ కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సెక్రటరీ అంబటి శంకర్, కారోబార్ సంతోష్‌లు పాల్గొన్నారు.

# చొప్పదండిలో పార్టీ విధేయతకు పట్టం కట్టిన ఎమ్మెల్యే మేడిపల్లి

### - కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

### - నిజాయితీ, ఆదర్శంగా నిలుస్తున్న ఎమ్మెల్యే : ఇప్పకు అభినందనల వెల్లువ

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి నియోజకవర్గంలో ఆదర్శ పాలనకు అచ్చు గుద్దినట్లు పాలన సాగిస్తున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుండి తన దైన మార్క్ చూపిస్తూ వస్తున్నారు.తాజాగా నియోజక వర్గంలోనే ప్రతిష్టాత్మకమైన కొండగట్టు దేవాలయం ఉత్సవ కమిటీని ప్రకటించి మరో సారి తనదైన శైలిని చాటుకున్నారు. చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డిని కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా ప్రకటించి పార్టీ విధేయతకు పట్టం కట్టారు.తనతో పాటు 11 మందిని డైరెక్టర్లుగా నియమించారు. శ్రీనివాస్ రెడ్డి గత 10 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా ఉంటూ, జిల్లా జనరల్ సెక్రటరీగా పని చేశారు. గత 4 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పని





చేస్తున్నారు.మొదటి నుండి పార్టీ పట్ల, మేడిపల్లి సత్యం పట్ల నమ్మకంగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్నారు.పార్టీ అధికారంలో లేనప్పుడు, ప్రతి పక్షంలో ఉండి అనేక సవాళ్ళను ఎదురుకున్నారు.అయినప్పటికీ పార్టీలో అందరినీ కలుపుకొని పోతూ ఉంటారని, అందరితో స్నేహ పూర్వకంగా ఉంటారనే పేరుంది.పార్టీ పట్ల విధేయతో ఉంటే ఎప్పటికైనా న్యాయం జరుగుతుంది అని మరో సారి నిరూపితం అయింది. అలాగే మేడిపల్లి సత్యం సైతం గత 50 ఏళ్ల క్రితం ఉన్న నిజాయితీ గల నాయకత్వాన్ని గుర్తు చేస్తున్నారానే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తుంది.ఎమ్మెల్యే గా గెలిచిన క్షణం నుండి అర్భాటాలు, సన్మానాలు,శిలాఫలకాలు వద్దు అంటూ నిరాడంభరతను చాటారు. అందుకు బదులుగా నోట్ బుక్కులు, పెన్నులు తేవాలని పిలుపు ఇచ్చి ఆదర్శంగా నిలిచారు. అలాగే నామినేటెడ్ పదవులు కూడా ఒక్క పైసా ఆశించకుండా పార్టీ విధేయు లకు కట్టబెట్టారు.అలాగే అధికారుల బదిలీలు, పోస్టింగుల్లోనూ డబ్బులు ఆశించకుండా వ్యవహారిస్తూ వస్తున్నారు.గతంలో పైసా లేనిదే పని జరగదు, ప్రతి పనికి ఒక రేటు అనే దుస్థితి నుండి ప్రజాప్రతినిధులు అంటే ప్రజా సేవకులు అని మేడిపల్లి నిరూపిస్తున్నారని నియోజకవర్గంలో జరుగుతున్న చర్చ.నిజాయితీ, జవాబుదారి తనం, ఆదర్శంగా ఉంటే ప్రజలు ఎప్పటికి అందరిస్తారనేది జగమెరిగిన "సత్యం".

# లంబాడిపల్లెలో ఆకట్టుకున్న చిరుతల రామాయణం నాటక ప్రదర్శన.

### - మూడు రోజులపాటు కళాకారుల ఆట,పాట,మాట.

### - శ్రీ రాములవారి పట్టాభిషేకం, సీత స్వయంవరం,రావణ వేద సన్నివేశంలో అద్భుత ప్రదర్శన

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో శ్రీరామ నావమిని పండుగను పురస్కరించుకొని మూడు రోజులపాటు ప్రదర్శించిన చిరుతల రామాయణం నాటక సన్నివేశం మండల ప్రజలను ఎంతగానో ఆకట్టుకునే ఆలోచింపజేసింది.మూడు రోజులపాటు జరిగిన చిరుతల రామాయణంలో సీతా స్వయంవరం,రావణ వ్యధ, శ్రీరాముల వారి పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీరాముడి వేషధారణలో చందబోయిన సంపత్ యాదవ్, దశరథుడి వేషధారణలో చందబోయిన మల్లయ్య, లక్ష్మణుడి వేషధారణలో చందబోయిన శ్రీనివాస్,నక్క ఓదెలు సీత వేషధారణలో తదితరులు తమ వేషధారణతో ఆకట్టుకునన్నారు.దశాబ్దాల కాలంగా కళను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ సందర్భంగా పలువురు హాజరై ప్రాచీన కళలను సంస్కృతి సంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు. నిత్యం ఫోన్లతో కుస్తీ పడుతున్న నేటి సమాజానికి చిరుతల రామాయణం లాంటి నాటక ప్రదర్శన ఎంతో మేలుకోల్తుందని వివరించారు. రామాయణం మహాభారతం మానవ జీవనంలో భాగం అని ఇలాంటి కళలు చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇలాంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు చుటు పక్కల గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపా రు.చిరుతల రామాయణం నాటక ప్రదర్శనకు సహకరించిన గ్రామస్తులకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చందబోయిన బాలయ్య, పింగిడి సంపత్ రెడ్డి నాగరాజు, పింగిలి అభిలాష్ రెడ్డి, కాటం సంపత్ రెడ్డి, సామంతుల రమేష్,గోనెల తిరుపతి, మోరపల్లి సంపత్ రెడ్డి, కాటం హనుమంత రెడ్డి, కయ్యం రవీందర్,జీల రేవంత్, బండారుపల్లి వెంకటే౦,నక్క ఓదెలు యాదవ్,అశోక్,హన్మడ్ల కనకా రెడ్డి, జంగా రమణారెడ్డి, నల్లల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొని తమ తమ పాత్రల్లో జీవించారు.

## మర్యాదపూర్వకంగా భేటీ

**సూర్య కరీంనగర్ టౌన్**



టిపిసిసి మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ సైఫ్ ఉల్లా ఖాలీద్ కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన సందర్భంగా కొత్తపల్లి పట్టణ మైనార్టీ సెల్ చైర్మన్ వికార్ అహ్మద్ ఖాన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారితో మర్యాదపూర్వకంగా భేటీ అయినారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

### - ఒకరి మృతి,ఇద్దరికీ తీవ్ర గాయాలు

**సూర్య వీణవంక / శంకరపట్నం**

శంకరపట్నం మండలం తాడికల్ శివారులో ఫ్లైఓవర్ దగ్గర ద్విచక్ర వాహనాన్ని కారు వెనుక నుంచి ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు సైదాపూర్ మండలం గర్రెపల్లి గ్రామానికి కొడగాని కిషన్ రావు తన భార్య శోభ కోడలు అరికెల అశ్వినితో కలిసి ద్విచక్ర వాహనంపై గర్రెపల్లి నుండి మానకొండూరు మండలం నిజాయితీ గూడెంలో బంధువులు మృతి చెందితే అంత్యక్రియల కోసం వెళుతున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనము తాడికల్ శివారులోని ఫ్లైఓవర్ వద్దకు చేరుకోగానే కారు డ్రైవర్ సిరిసిల్లకు చెందిన ఇల్లందుల కనకయ్య అతివేగంగా జాగ్రత్తగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కిషన్ రావుకు తలకు అతని భార్య శోభకు తల తొంటి ఎముకకు, కోడలు అశ్వినికి రెండు కాళ్లకు కంటి వద్ద తీవ్రంగా గాయాలయ్యాయి . చికిత్స నిమిత్తం వీరిని 108 లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శోభను మెరుగైన వైద్యం కోసం సన్ షైన్ హాస్పిటల్కు తరలించారు. శోభ(50) చికిత్స పొందుతూ మృతి చెందింనది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొత్తపల్లి రవి తెలిపారు.

## అకాల వర్షం అపార నష్టం

### - నేలకొరిగిన మొక్కజొన్న నేల రాలిన మామిడి

**సూర్య గన్నేరువరం**



బుధవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న మామిడి రైతులకు అపార నష్టం వాటిల్లింది. మండలంలోని మాదాపూర్ గ్రామంలో రైతులు మాడుగుల మహేష్, గొడుగు స్వామి లకు చెందిన మొక్కజొన్న పంట మొత్తం నేలకొరిగింది. ఇదే గ్రామంలో మామిడి తోటల్లో మామిడి కొమ్మలు విరిగిపడడంతో పాటు పెద్ద మొత్తంలో మామిడి కాయలు నేలరాలిపోయాయి. పంట చేతికి అందే క్రమంలో ప్రకృతి విపత్తుతో నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టం ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీడీవో

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈ జీఎస్ కింద మంజూరైన 5,లక్షల సిసి రోడ్ ను మండల ఎంపీడీవో పుల్లయ్య గురువారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని రేవంత్ సర్కార్ నీ కొనియాడారు. ఈ యొక్క నిధులు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి గ్రామ కార్యదర్శి సమ్మ రాజేశ్వర్, ఇల్లందకుంట దేవస్థాన ధర్మకర్త, రాచపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మూడెత్తుల మల్లేశం, అరెల్లి మోహన్, ఎండి లాల్ మహ్మద్, మోత్కూర్ గణేష్, బెల్లం ఐలయ్య యాదవ్, బెల్లం ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య సర్టిఫికెట్ ముగింపు కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం విలువలతో కూడిన విద్య అనే అంశంపై సర్టిఫికెట్ కోర్స్ ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి వరలక్ష్మి ప్రిన్సిపల్ మాట్లాడుతూ విలువలతో కూడిన సమాజం నిర్మాణానికి యువత భాగస్వామ్యం కావాలని అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మ కుమారి సిస్టర్ ఆరతి హాజరయ్యారు. ఇందులో బీకాం రెండో సెమిస్టర్ విద్యార్థులు పాల్గొని వినయం శాంతి,ప్రేమ,ఎదుర్కోవడం, ధైర్యం, సహకారం, నిజాయితీ, స్వేచ్ఛ, ఐకమత్యంలి, అనే విషయాలపై ఈ కోర్సులో నేర్చుకున్నారు . ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి కామర్స్ విభాగాధిపతి, డాక్టర్ రజనీ దేవి, విద్యార్థుల్ను పాల్గొన్నారు.

## వర్ష సూచన ఉన్నప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించరా ??

### - బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**సూర్య కరీంనగర్**



తెలంగాణలో భారీ వర్షాలు ఉన్నాయని ఒకవైపు వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికీ కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న ధాన్యాన్ని తడవకుండా తాడిపత్రిలు సమకూర్చకపోవడంరైతాంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలిసి ఆయన కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు తక్షణం కొనుగోలు కేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని, హమాలీలు, గోనే సంచులు, సుతిలి, రవాణా ఏర్పాటు చేసేలా అధికార యంత్రాంగాన్ని ఆదేశించాలని , ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిస్తే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

## హనుమాన్ భక్తులకు అన్నదానం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ చుట్టుపక్కల వివిధ గ్రామాల నుండి కొండగట్టుకు కాలినడకన బయలుదేరిన ఆంజనేయ స్వాములకు మరియు హనుమాన్ మాల ధరించిన స్వాములకు అన్నదానం చేయడం జరుగుతుందనీ నిర్వాహకులు డి. సంపత్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్త జైపాల్ రెడ్డి వచ్చి హనుమాన్ స్వాములకు వడ్డన చేసినారు. ఈ కార్యక్రమం దాతలు మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, కొత్త జైపాల్ రెడ్డి, చల్ల హరి శంకర్, ఆది వివేక్ ,అన్నమనేని రాంప్రసాద్ రావు, ఎంఎ కరీం,గడప నాగరాజు. మాదాటి శ్రీను దాతల సహాయంతో జరుపబడును అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు శ్రీను స్వామి విజయ స్వామి నల్ల ఆదిరెడ్డి స్వామి కుమారస్వామి ఆటో నరేష్ స్వామి సంకురి వెంకటస్వామి శివ స్వామి సంతోష్ స్వామి, కొత్త జైపాల్ రెడ్డి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి బకాయిలను విడుదల చేయాలంటూ మున్సిపల్ కార్మికుల సమ్మె

**సూర్య సిరిసిల్ల టౌన్**



మున్సిపల్ కార్మికులకు రావలసిన బకాయిలను నాలుగైదు రోజులలో విడుదల చేయకపోతే మళ్ళీ సమ్మెలోకి వెళ్తారని సిఐటియు ప్రధాన కార్యదర్శి కోడం రమణ అన్నారు.సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు తమ పిఆర్సి బకాయిలను విడుదల చేయాలంటూ సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ పిఆర్సి బకాయిల కోసం ఈరోజు సమ్మెకు దిగారని తెలిపారు. నాలుగైదు రోజులలో పిఆర్ సి బకాయిలను చెల్లిస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించినట్టు తెలిపారు.

# అభివృద్ధి చేయడానికి ముసుగెందుకు 10 సంవత్సరాలు మీదే అధికారం

## - నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ఎం అభివృద్ధి చేశాడో చెప్పాలి - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అభివృద్ధి చేయడం కోసం ఎమ్మెల్యే పార్టీ ముసుగు వేసుకోవడం ఎందుకో అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో గురువారం విలేక రుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగ నైతిక విలువల గురించి నేను మాట్లాడితే ఎమ్మె ల్యే సంజయ్ ఉలిక్కి పడడం ఎందుకు అన్నారు. మా తాతల తండ్రుల కెళ్ళి కాంగ్రెస్ పార్టీ మాదే అంటూ మీకు అనుకూలంగా అవకా శం వస్తే కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా రాకపోతే తిరుగు బాటు ఇదేనా మీ సిద్ధాంతం అన్నారు. మీకు అవ కాశం వస్తే కాంగ్రెస్ పార్టీ లేకపోతే ఏ రాజకీ య పార్టీ అవకాశం వస్తే అదేనా మీ పార్టీ అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ మీ ఇంట్లో పుడితే బయటకు ఎందుకు పోయినట్లు..అని సంజయ్ కుమార్ ను నిలదీశారు. తాను టీడీపీలో రామా రావు ను విభేదించి మంత్రి పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ లో చేరిన విషయాన్ని



గమనించాలి అన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయంలో ఏనాడు చలించలేదు. కాంగ్రెస్ పార్టీ విధానం నాకు శిరోదార్యం అన్నారు. బీఆర్ ఎస్లో 10 ఏళ్ళు దౌర్జన్యం చేశారు. బీ ఆర్ ఎస్ దౌర్జన్యం తట్టుకోలేక యువకుడు సారంగాపూర్ అడవుల్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు నిజం కాదా అన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి పై రౌడీ షీట్ ఓపెన్ చేయించారు. టీ ఆర్ ఎస్ లో చేరనందుకు తుంగురు సర్పంచ్ ను సస్పెండ్ చేయించారు. ఇంకా మీ దౌర్జన్యం గురించి ఎన్ని చెప్పాలి ఇవి చాలవా అన్నారు. ఐదేళ్లు పరోక్షంగామరో ఐదేళ్లు ప్రత్యక్షంగా పాలన చేశారు కదా ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని సంజయ్ కుమార్ కు జీవన్ రెడ్డి సవాలు విసిరారు. అభివృద్ధి ప్రజాస్వామ్యం లో పౌర హక్కు, అభివృద్ధి చేయడానికి ఏ ముసుగు వేసుకోవాల్సిన అవసరం లేదు అన్నారు. ఏం పీ టీ సీ మృతి చెందితే ఆ సీటు ఖాళీ గా ఉందని మండల అధ్యక్ష పదవి భర్తీ చేయలేదు. జగిత్యాల మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కు మాసనిక క్షోభతో రాజీనామా చేశారు. బలహీన వర్గాల హక్కులు కాపాడాలని రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పంచాయతీ రాజ్ చట్టంలో సవరణ చేపట్టి, స్థానాలు భర్తీ చేశారు. ఎవరు ఎన్ని ఆడాంకులు సృష్టించినా కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడమే నా లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, గాజేంగి నందయ్య గుంటి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## సుల్తాన్ పూర్ లో హనుమాన్ దీక్షాపరుల పాదయాత్ర



**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ లో గురువారం హనుమాన్ దీక్షాపరులు పాదయాత్ర చేపట్టారు. ఈ యాత్ర సుల్తాన్ పూర్ నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు కొనసాగనున్నట్లు భక్తులు తెలిపారు. జరగనున్నది. రామనామ స్మరణతో భక్తులు భజన సంకీర్తనలు పాడుతూ నడుచుకుంటూ తరలి వెళ్లారు. అప్పల కొమురయ్య, అప్పల బాలాజీ, ముద్ర వేణు సతీష్, తొర్తి అంజయ్య, చందు, లక్ష్మణ్ , సాత్విక్, అంజయ్య,పాదయాత్ర చేపట్టిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఆకుల హరీష్ గౌడ్, , గురు సాములు,అంజయ్య, రాజేశం, మల్లేశం,పాదయాత్ర విజయవంతం చేయాలని కోరుకున్నారు.

## రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర


**సూర్య కోనరావుపేట**



రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు.గురువారం కోనరావుపేట మండలం రామన్నపేట, కొలనూర్ గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య తో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. అంతకుముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ....రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ దేశ మంతా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర ను చేపట్టారు. డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచడం కోసం అసెంబ్లీలో తీర్మానించడం, అమలు చేయడం గొప్ప నిర్ణయం అని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, వెంకన్న, నాగభూషణంఅజీమ్ ,పాక్స్ డైరెక్టర్ నాగిరెడ్డి,మాజీ సర్పంచ్ అబ్దుల్ రషీద్,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే రుక్మిణి, నాలుక సత్యం కర్రోళ భాస్కర్ , వీరవేణి తిరుపతి,గణేష్,ఆగేష్, భాస్కర్ రావు,సదానందం, అతికం శ్రీనివాస్ గౌడ్, సంజీవ్, కమలాకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల చందుర్తిలో స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పి ఎం శ్రీ ప్రాథమిక పాఠశాల, గొల్లవాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామం లోని ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు అడ్మిషన్లు తీసుకున్నారు. ఏటా ప్రభుత్వం జూన్ మాసంలో బడిబాట కార్యక్రమం ద్వారా అడ్మిషన్లు తీసుకుంటుంది. కానీ ఆ సమయం వరకు ప్రైవేట్ పాఠశాలలన్నీ ముందస్తు అడ్మిషన్లు తీసుకొని వెళ్తాయని భావించి ఈ నిర్ణయం తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో కూడా స్పెషల్ అడ్మిషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యా యురాలు వేముల సుజాత తెలిపారు. మొదటిరోజు నిర్వహించిన ఈ స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ లో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళే 30 మంది విద్యా ర్థుల ను నూతనంగా పాఠశాలలో చేర్చుకున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పీఎం శ్రీ ద్వారా పాఠశాల అభివృ ద్ధి కార్యక్రమాల గురించి, విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ అడ్మిషన్లు అడుగుతు న్నామని, మొదటి రోజే 30 అడ్మిషన్ రావడం సంతోషకరమని, ఈ స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ ను ఇలాగే కొనసాగిస్తూ పిఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు వేముల సుజాత, ప్రాథమిక పాఠశాల గొల్లవాడ ప్రధానోపాధ్యాయులు గుర్రం బాలకిషన్, ఉపాధ్యాయులు రాచకొండ ప్రసాద్, కొత్తూరి శ్రీధర్, రాకం రవికుమార్, కాపిల్ల నరేష్, మమత, స్వప్న జ్యోతి, శైలజ పాల్గొన్నారు.

## పలు అంశాలపై అధికారుల సమీక్ష సమావేశం

**సూర్య పాలకుర్తి.**

పలు అంశాలపై గురువారం ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో రామ్మోహన్ చారి తాసి ల్దార్ జ్యోతి హాజరైన ఈ సమావేశంలో అధికారులు పలు అంశాల పైన సమీక్షించారు. రేషన్ కార్డుల జారీ విషయంలో సుదీర్ఘంగా చర్చించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ ప్రారంభించాలని అలాగే ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక సిమెంట్ కంపెనీ ఉద్యోగస్తుల రేషన్ కార్డుల వివరాలు సేకరించి చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించి నట్లు తెలిసింది. అలాగే మిషన్ భగీరథ మంచినీటి సరఫరా విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కూడా చర్చిం చారు. రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారులను ప్రోత్సహించాలని పెద్ద యూని ట్స్ కాకుండా చిన్న యూనిట్స్ కు దరఖాస్తు పెట్టుకునే విధంగా సూచించా లని సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. అయితే గ్రామపంచాయతీల్లో నిధుల కొరత ఉండటం వల్ల మిషన్ భగీరథ వంటి పనులకు అవరోధం ఏర్పడే అవకాశాలు ఉన్నందున జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు వచ్చే విధంగా ప్రయత్నాలు చేయాలనేటువంటి అంశాలను కూడా అధికారులు ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.

## భూకంపం వదంతులపై భయాందోళనలు

**సూర్య పాలకుర్తి**



రామగుండంలో భూకంపం అంటూ సోషల్ మీడియాలో గురువారం వదంతులు రావడంపై జనాల్లో భయాందోళన వ్యక్తం అయింది. తేదీలతోటి సహా ఈ ప్రచారం చేయడంతో సర్వత్ర చర్చనీ అంశంగా మారింది. కొన్ని గంటల వ్యవధిలోనే ఈ ప్రచారం అన్ని వాట్సాప్ గ్రూపులోని గ్రామాల్లో పెద్ద ఎత్తున చెక్కర్లు కొట్టడంతో సర్వత్ర చర్చనీ అంశంగా మారింది. కొంతమంది ఈ ప్రచారం తమను మానసికంగా భయాందోళనకు గురి చేస్తుందని చర్చించుకోవడం కూడా "సూర్య"దృష్టికి వచ్చింది.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆది శ్రీనివాస్

### -ఐకేపీ సెంటరు కు కరెంట్ సరఫరా

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రా నికి కరెంట్ సరఫరా చేయించి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్ ఇచ్చిన మాట నిలబెట్టుకు న్నాడు.గత సీజన్లో ఐకేపీ సెంటర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి వచ్చినప్పుడు కొనుగోలు కేంద్రంలో కరెంట్ లేక రాత్రి పూట రైతులకు ,హమాలీల కు ఇబ్బంది అవుతుంది ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లగా అధికారులతో మాట్లాడి ఒక ట్రాన్స్ ఫార్మర్ తో పాటు అవసరం అయినా స్థంబాలకు నిధులు మంజూరు చేశారు. పనులు పూర్తి కాలేవని తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో పనులను కంప్లీట్ చేయాలనిఆదేశాలు జారి చేశారు.సదరు కాంట్రాక్టర్ అధికారులు గురు వారం పనులు పూర్తి చేసి కరెంట్ సరఫరా చేశారు.ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసి పనులు పూర్తి అయ్యేలా కృషి చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కోనరావుపేట రైతులు నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఉరి వేసుకున వ్యక్తి ఆత్మహత్య

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణం కశ్మీర్ గడ్డకు చెందిన మహమ్మద్ అజీజ్ (31) అనే వ్యక్తి మద్యానికి బానిసై మద్యం మత్తులో ఇంట్లో ఉరేసుకొని మరణించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బార్ అసోసియేషన్ కార్యదర్శికి సన్మానం

**సూర్య మెట్పల్లి:-**




ఇటీవల పట్టణ బార్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పసునూరి శ్రీనివా స్ ను పట్టణంలోని దుబ్బ వాడకు చెందిన 21 వార్డు పద్మశాలి సంఘం ఆధ్వర్యం లో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పద్మశాలి సమాజానికి చెందిన న్యాయవాది శ్రీనివాస్ న్యాయవాదుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షు లు భీమానతి సత్యనారాయణ, నాయకులు అందె ఉదయ్ కుమార్, చిలుక లక్ష్మణ్, పోతు రామ్ దాస్, భీమానతి ప్రకాష్, చంద్రకాంత్, బాస రవి, బి. సత్యం, తిరునగరి కిషోర్, చాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టిమల్లలో గావ్ ఛలో బస్తీ ఛలో

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో గావ్ ఛలో బస్తీ ఛలో ప్రోగ్రాం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామస్తులతో మమేకమై బిజెపి పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారన్నారు.అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి గ్రామంలోని రామాలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసి పలు వివరాలను అడిగితెలుసుకున్నారు. బిజెపి అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, బూత్ అధ్యక్షుడు జెట్టి విజయ్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ గుండా శ్రీకాంత్ గౌడ్, వేణు,హన్మండ్లు,జలపతి,శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహ భరితంగా లీగల్ లిటరసీ కార్యక్రమం

**సూర్య, వేములవాడ**

వేములవాడ శాత్రాజుపల్లిలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ప్రాథమిక హక్కులు, కర్తవ్యాలపై లీగల్ లిటరసీ కార్యక్రమం ఉత్సాహాభరిత వాతావరణంలో అత్యంత ప్రేరణాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా రాధిక జైస్వాల్ (సీనియర్ సివిల్ జడ్జ్ మరియు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, రాజన్న సిరిసిల్ల కార్యదర్శి), చింటోజు భాస్కర్ (లోక్ అదాలత్ మెంబర్), నమేత రమేష్ (అడ్వకేట్), శ్రీ ఆడెపు వేణు, (డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్), కుమార్ (అడ్వకేట్) హాజరై, విద్యార్థులతో తమ




అనుభవాలు పంచుకుంటూ, ఒక బాధ్యతాయుత పౌరుడిగా హక్కులు, కర్తవ్యాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. కేవలం ఉపన్యాసాలతో కాకుండా, ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా మారింది. సాంస్కృతిక ప్రదర్శనలు, చైతన్యభరితమైన మాక్ పార్లమెంట్, ఆసక్తికరమైన మూట్ కోర్ట్, జ్ఞానంతో నిండి ఉన్న ఎక్స్‌పో %-% అన్నింటినీ విద్యార్థులు హృదయపూర్వకంగా ప్రదర్శించారు. అతిథులు విద్యార్థుల సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, చురుకుదనాన్ని ప్రశంసిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. లావణ్య, వైస్ ప్రిన్సిపాల్ బి సుమలత, అధ్యాపక బృందం, విద్యార్థినుల ఉత్తేజభరిత భాగస్వామ్యం ప్రధాన పాత్ర పోషించాయి. ఈ రోజు విద్య, జాగృతి పౌర బాధ్యత పట్ల చైతన్యాన్ని కలిగించిన ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా పాదయాత్రలు

## - మాకొండూరు ఎమ్మెల్యే: డా.కవ్వంపల్లి

**సూర్య - మానకొండూర్ :**

రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పాదయాత్రలు చేపట్టిందని మానకొండూరు శాసనసభ్యులు డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఈనెల 2వ తేదీన ప్రారంభమైన జైబాపు, జైభీం, జై సంవిధాన్ నినాదంతో ముంజంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. ఆయా గ్రామాలలో ప్రధాన వీధుల గుండా మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబెద్కర్, భారత రాజ్యాంగం పుస్తకాన్ని చేతబట్టి రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వివరించుకుంటూ పార్టీ జెండాను ఆవిష్కరించి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డా. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే విధంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధిహామీ ద్వారా ఎంతో మంది పేదల కడుపు నింపుతుందని తెలిపారు. గత తొమ్మిది రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైబాపు, జైభీం, జై సంవిధాన్ గురువారంతో ముగించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, కరీంనగర్ ఏడవ డివిజన్ అధ్యక్షులు బండి మల్లేశం గౌడ్, అధికార ప్రతినిధి రామిడి తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, ముంజంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పాశం కనకయ్య, ఏనుగు చొక్కా రెడ్డి, మాచర్ల తిరుపతి, సాధవేని సత్తయ్య, పిట్టల శ్రీనివాస్, నాగెల్లి నరసయ్య, కందుకూరి శ్రావణ్, శోభన్ రెడ్డి, వెల్పుగొండ రాజు, తదితరులు ఉన్నారు.

# సోషల్ మీడియాలో ప్రచారం...సింగరేణి ప్రాంతంలో భూకంపం వస్తుందటా!

## - భయాందోళనలో ప్రజలు....

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రం సింగరేణి ప్రాంతంలోని రామగుండం ప్రాంతంలో భూకంపం వస్తుందని ఎపిక్ ఎర్త్ కేక్ సంస్థ అంచనా వేసిందని ప్రచారంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. 17వ తేదీ లోగా ఎప్పుడైనా భూకంపం రావచ్చనే "సర్వే" సోషల్ మీడియాలో ప్రచారం జోరు అందుకోవడంతో ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతుంది. గత సంవత్సరం డిసెంబర్-04 వ తేదీన రామగుండం ప్రాంతంలో ఉదయం 07.26 గంటలకు రెక్టర్ స్కేల్ పై 5.3 తో ప్రకంపనలు వచ్చాయి. దీంతో ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో రాజాపూర్ ప్రాంతంలో ఓబీ(మట్టి) కుప్పలు కొద్ది పక్కకు ఒరుగగా, పెద్దపల్లి-మంథని ఆర్ అండ్ బి రోడ్డు మధ్యలో రంధ్రాలు పడ్డాయి. అప్పుడు ఈ ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. మరోసారి భూకంపం వస్తుందనే ప్రచారం తీవ్ర చర్చకు దారితీసింది.

# ఉచిత పశువైద్య శిబిరం

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూరు మండలంలోని దేవంపల్లి గ్రామంలో పీవీ నరసింహారావు వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్ ,కరీంనగర్ వారి జాతీయ సేవా పథకం కార్యక్రమం లో భాగంగా గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కార్తీక మాట్లాడారు వెటర్నరీ విద్యార్థులు పశు వైద్య చికిత్స లు నేర్చుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ వైద్యశిబిరంలో సుమారు 45 పశువులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కాలేజ్, కరీంనగర్ డా. వినీత, మానకొండూర్ పశువైద్యాధికారి డా. సుష్మిత , డా.అరవింద్ రెడ్డి ,సిబ్బంది కనకయ్య ,సంధ్య రాణి, వెంకటయ్య ,అరుణ్ సాగర్ ,కళాశాల సిబ్బంది, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.






# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సూర్య, సెంటినరీ కాలనీ:**

రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు రొద్ద బాపన్న, రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క - కొమురయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెల కొమురయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండే పోశం ఆధ్వర్యంలో రాజాపూర్ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రాజాపూర్ గ్రామ వీధుల్లో తిరుగుతూ -జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెత్కూరి అవినాష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నూరి వెంకటి, గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షులు మాటేటి సాగర్, నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లెల సతీష్, కాశెట్టి తిరుపతి, పాశం కొమురయ్య, మాటేటి రవి, నామని కొమురయ్య, మాజీ వార్డ్ మెంబర్ నిట్టూరి స్వరూప, ఎండి. చోటమియ, ఉమ్మనవేన కుమార్, మాటేటి మధుకర్, మాటేటి శంకర్, కన్నూరి లింగయ్య, కన్నూరి పర్వతాలు, సంగె మొండి, ఉగ్గె నవీన్, నూనేటి పోచమల్లు, ఉగ్గే కొమురయ్య, ఉగ్గె రాజబాబు, ఎండి.సమీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**



మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి 54వ జన్మదిన వేడుకలు సదాశివపల్లి, మానకొండూర్, ముంజంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రవీంద్రాచారి జన్మదినాన్ని పురస్కరించుకుని ముంజంపల్లి గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మానకొండూర్ చెరువు కట్ట నుండి పల్లెమీది వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు. మానకొండూరులో గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రవింద్రాచారికి గజమాలతో సత్కరించి, శాలువాలు, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముంజంపల్లిలో జరిగిన మండల అధ్యక్షుడు రవీంద్ర చారి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు కొండ్ర సురేష్, మండల మహిళ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, ఎర్రల్ల కవిత, పాకాల వనిత రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, రామిడి తిరుపతి, బండి మల్లేశం, ఎగ్గోలపు శ్రీనివాస్, వంగల మల్లేశం, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్, మీసా సత్యనారాయణ,

# కన్నుల పండుగగా రాములోరి బ్రహ్మోత్సవాలు

## - మల్లాపేట రామాలయం లో అహోబిలం జీయర్ స్వామి చే స్వామివారి కళ్యాణ తంతు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని మల్లపేట రామాలయంలో సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం అహోబిలం జీయర్ స్వామి సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. భక్తుల రామనామ స్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా అహోబిలం జీయర్ స్వామి భక్తులకు శ్రీరాముని విశిష్టతను, ఆలయ నిర్మాణ విశిష్టతను భక్తులకు తెలియజేస్తూ ఆలయ కట్టడం చాలా బ్రహ్మాండంగా ఉందని కొనియాడారు. రాతి కట్టడాలతో నిర్మించిన కట్టడం కనువిందు చేస్తుందన్నారు. కల్యాణ వేడుకకు ఆలయ వ్యవస్థాపకులు మాజీ మంత్రి చెన్నమనేని ఆనందరావు, కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మీ నరసింహారావు హాజరై స్వామి వారి కళ్యాణ తంతును జరిపించారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్లు బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, సెస్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊషన్నపల్లి పాఠశాలలో పాఠాలు బోధించిన తహసీల్దార్.

## - ప్రభుత్వ పాఠశాల సందర్శన.

## - పిల్లలకు తాను రాసిన కథల పుస్తకం అందజేత.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ పుల్లూరు జగదీశ్వరరావు సందర్శించారు. తాను రాసిన "లిటిల్స్" బాలల (బైలింగ్వల్ - తెలుగు, ఇంగ్లీష్) కథల పుస్తకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. ఇందులోని కథలను పిల్లల చేత చదివించాలని ఆయన సూచించారు. అనంతరం తహసీల్దార్ పాఠశాల పిల్లలకు గణితం బోధించారు. చతుర్విధ ప్రక్రియలకు సంబంధించిన లెక్కలు వేస్తూ పిల్లల నుంచి జవాబులు రాబట్టారు. పిల్లలు చక్కగా స్పందించి, సరైన జవాబులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని జగదీశ్వరరావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ తహసిల్దార్ జగదీశ్వరరావు రాసిన "లిటిల్స్" బాలల (బైలింగ్వల్ - తెలుగు, ఇంగ్లీష్) కథల పుస్తకంలో ఆసక్తిని రేకెత్తించే అద్భుతమైన 24 కథలున్నాయని, అవి పిల్లలు సులభంగా చదవడానికి, అర్థం చేసుకోవడానికి ఎంత గానో దోహద పడుతాయన్నారు. ఇందులోని ప్రతి కథ నీతి, మంచి సందేశంతో కూడి ఉందని, ఇంత మంచి పుస్తకాన్ని రాసి, పిల్లలకు అందజేసిన జగదీశ్వరావుకు ఈర్ల సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, కొంకటి శ్రీవాణి, పిల్లలు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ కార్యకర్తలు ఎవ్వరికీ భయపడవద్దు

## -దేశాభివృద్ధికి కంకణం కట్టుకుందాం -రామగిరి మండల శాఖ అధ్యక్షుడు కొందు లక్ష్మణ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో మండల అధ్యక్షుడు కొందు లక్ష్మణ్ అధ్యక్షతన బిజెపి పార్టీ క్రియాశీల మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొందు లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ బలోపేతం చేయడానికి రాష్ట్ర కమిటీ సూచనల మేరకు మండలంలోని ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. తెలంగాణలో రాబోయేది తెలంగాణ ప్రభుత్వమని ఇతర పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన భయపడవద్దని కార్యకర్తలందరికీ బిజెపి పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తల్లో ధైర్యం నింపారు. ఎవరైతే పార్టీ కోసం



కష్టపడతారు రేపటి రోజున వాళ్లకు తగిన గుర్తింపు లభిస్తుందని,ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి గ్రామ గ్రామాన బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాల గురించి మరియు పార్టీ చేస్తున్న దేశాభివృద్ధి గురించి ప్రచారం చేయాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించడమే మా లక్ష్యమని కార్యకర్తల్లో జోష్ నింపారు. త్వరలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి బీజేపీ కార్యకర్త వార్డు మెంబర్ మొదలుకొని జడ్పీటీసి స్థాయి వరకు పోటీ చేయాలని పోటీ చేసిన వారిని గెలిపించడమే బిజెపి పార్టీ ముందున్న మొదటి లక్ష్యమని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తోట్ల రాజు మహిళా నాయకురాలు రోడ్డ వరలక్ష్మి, బిజెపి నాయకులు కొత్త కమలాకర్, కృష్ణ, ఇరుగురాళ్ల సంపత్, చిదురాల శివ, కందుల మహేష్, నాంసాని మహేష్, బత్తిని శివకుమార్, రంజిత్ కుమార్, గసిరెడ్డి నాగరాజు, ముక్కెర మణికంఠ, కలికోట రమణ చారి, మైదం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నిర్వహణ పనులను పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి

**సూర్య, మంథని**



మంథని మండలం గుంజపడుగు గ్రామంలో గ్రామపంచాయతీ నిర్వహణ పనులను డివిజనల్ పంచాయతీ అధికారి కె .సతీష్ కుమార్ పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పనులు పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా లీకేజీ పనులు, నర్సరీ పనులు, ఇంటింటి చెత్తసేకరణ, వర్మీ కంపోస్ట్ తయారీ మరియు ఎండ కాలంలో మంచినీటి సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా ఉండాలని పంచాయతీ కార్యదర్శి కి తగు సూచనలు జారీ చేశారు. క్రితం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గుంజపడుగు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలతో 11.04.2025 రోజున 0-6 సం లోపు ఉన్న బాలబాలికల యొక్క ఎదుగుదల పరీక్షలు నిర్వహించుట గూర్చి మరియు ఇట్టి కార్యక్రమంలో అందరూ పిల్లలు పాల్గొనేలా చూడాలని అవగాహన కల్పించి జిల్లా కలెక్టర్ ఆదేశాలను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో గుంజపడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి జె.భానుప్రసాద్, నాగారం, చిల్లపల్లి, ఉప్పట్ల, దుబ్బపల్లి, బెస్తపల్లి, కన్నాల గ్రామ పంచాయతీ ల అంగన్వాడీ కార్యకర్తలు, మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఓ 21 రద్దు చేసే వరకు జేఎన్టీయూ అధ్యాపకుల పోరాటం

### - విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేసిన అధ్యాపకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరి కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధులు గురువారం బహిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ముందు మెట్ల మీద కూర్చుని ఆందోళన చేపట్టారు. స్టేట్ అసోసియేషన్ ఫర్ కాంట్రాక్ట్ టీచర్స్ పిలుపు మేరకు హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వద్ద సమస్యలు విన్నవించడానికి, జీఓ 21 కు వ్యతిరేకంగా శాంతియుత నిరసన చేపట్టడానికి వెళ్లిన రాష్ట్రం లోని 12 విశ్వవిద్యా లయాలకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అక్రమ అరెస్ట్ తో పాటు ప్రత్యేకంగా మహిళా కాంట్రాక్టు అధ్యాపకుల పట్ల పోలీసుల ప్రవర్తించిన తీరును వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసోసియేషన్ విద్యా సంస్థలు బంద్ కు పిలుపునిచ్చారు. కాగా ఈ పిలుపులో భాగంగా జేఎన్టీయూహెచ్ అనుబంధ కాలేజీ అయిన మంథని కాలేజీకి చెందిన సహాయ ఆచార్యులు బంద్ లో పాల్గొన్నట్లు కాంట్రాక్టు అధ్యాపకులు తెలిపారు. సెంటినరీ కాలనీ మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్, మెకానికల్, ఈఈఈ, మైనింగ్, సిఎస్ఇ, సిఎస్ఎం మొదటి సంవత్సరం విద్యార్థులకు మిడ్ ఎగ్జామ్స్ నడుస్తుండగా వాటిని కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు బహిష్కరించారు. దీంతో ప్రిన్సిపాల్ డా.బులుసు విష్ణువర్ధన్ స్థానిక గెస్ట్ ఫ్యాకల్టీ, టెక్నీషియన్ లతో ఈ పరీక్షలను నిర్వహించారు. ఈ కళాశాలలో 38 మంది కాంట్రాక్టు ఫ్యాకల్టీ పని చేస్తుండగా నిరసనలో 36 మంది ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూల్ లో ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతుల ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ 8 ఇంక్లైన్ కాలనీ లోని సెక్టార్-3 సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులను అఫిషి యేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సంస్థ చైర్మన్ %ండ% మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం ఆదేశాల మేరకు ఈ శిక్షణ ను ఏర్పాటు చేయడం జరిగిందని, పాలిటెక్నిక్ ద్వారా అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, దూర ప్రాంతాలకు వెళ్ళకుండా సమీపంగా సింగరేణి యాజమాన్యం సెక్టార్ -3 పాఠశాలలో ఉచితంగా కోచింగ్ ఏర్పాటు చేయడం వల్ల చాలా మంది నిరుపేద విద్యార్థులకు ఉపయోగ పడుతుందని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు అన్నారు. ఈ అవకాశాన్ని సింగరేణి పాఠశాల విద్యార్థులు, సింగరేణి ఉద్యోగుల పిల్లలు మరియు పరిసర ప్రాంత విద్యార్థులు వినియోగించుకోవాలని ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నిమ్ డీజీఎం ఎస్టేట్ ఏం.హుస్సేన్, డివైపిఎం వంశీధర్, పాఠశాల హెడ్ మాస్టర్ ఎన్.సుందర్ రావు, ఉపాధ్యాయులు పి.రమేష్, నాంచారయ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ధర్మారం లో పేకాట రాయుల్ల అరెస్ట్

**సూర్య, ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలోని గణేష్ నగర్ లో గురువారం నాడు పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకోని వారి వద్ద నుండి 24,900/- రూపాయలు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు ధర్మారం ఎస్ ఐ శీలం లక్ష్మణ్ తెలిపారు. ఇందులో ఒక వ్యక్తి పారిపోయినాడు. పేకాట రాయుళ్లను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఏ ఎస్ ఐ అబ్దుల్ జలీల్, హెడ్ కానిస్టేబుల్ జి.భూమయ్య, కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, రజినీకాంత్, నరేందర్ లను ఎస్ ఐ అభినందించారు.

## గురుకుల పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి

### - డైనింగ్ హాల్ ను ప్రారంభించిన విప్ అడ్లూరి

**సూర్య, ధర్మారం 02**



ధర్మారం మండల కేంద్రంలోని గిరిజన మినీ గురుకుల (బాలికలు) పాఠశాలలో సుమారు 10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన డైనింగ్ హాల్ ను అధికారులు మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగిరిజన మినీ గురుకుల (బాలికలు) పాఠశాలలో సుమారు 10 లక్షల వ్యయంతో నిర్మించిన డైనింగ్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థకు పెద్ద పీట వేసిందని,విద్యార్థులకు డైట్ చార్జీలను,కాస్మొటిక్ చార్జీలను పెంచడం,హాస్టల్లో మౌలిక వసతులను కల్పించడం వంటి ఎన్నో కార్యక్రమాలు మన ప్రభుత్వం వచ్చిన వెంటనే చేపట్టడం జరిగిందని, ధర్మపురి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కూడా ముఖ్యమంత్రి మంజూరు చేయడం జరిగిందని,అదే విధంగా ఒక డిగ్రీ కళాశాల, ఐటిఐ కలశాల ను కూడా మంజూరు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు సంబంధించి డైట్ విషయంలో కూడా ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని,మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,అధికారులు కూడా ఎప్పటికప్పుడు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందో లేదో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎప్పుడూ ఎటువంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాణి స్కూల్ యజమాన్యం ఫీజుల విషయంలో వేధిస్తున్నారు

### - సింగరేణి తో వాణి స్కూల్ ఒప్పందాన్ని రద్దు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

వాణి స్కూల్ యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థుల ఫీజుల విషయంలో వేధిస్తున్నారని, సింగరేణి యాజమాన్యంతో జరిగిన వాణి స్కూల్ ఒప్పందాన్ని రద్దు చేయాలని వివిధ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. రామగిరి మండలం సెంటనరీ కాలనీ లోని వాణి సెకండరీ స్కూల్ యాజమాన్యం స్కూల్ యందు ఫీజుల విషయంలో వేధిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా వాణీ పాఠశాల ప్రిన్సిపాల్ ను నిలదీశారు. పాఠశాలలో ఎటువంటి వసతులు లేవని, అమ్మాయిలకు సరియైన మరుగుదొడ్లు లేవని, కనీసం మంచినీరు కూడా అందుబాటులో లేకపోవడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల అధ్యక్షుడు వైనాల రాజు , మాజీ జెడ్పిటిసి వెంకటరమణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ కూలీలకు రోజు వారీ వేతనం ఆరు వందల రూపాయలు చెల్లించాలి

### - నాలుగు కిలోమీటర్లు వెళ్లి పనిచేసిన గిట్టుబాటు కాని ఉపాధి కూలి

**సూర్య, మంథని**



ఉపాధి హామీ కూలీలకు రోజు వేతనం 600 రూపాయలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. మంథని మండలం గాజుల పల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు నాలుగు నుంచి ఐదు కిలోమీటర్లు అటవీ ప్రాంతానికి వెళ్లి పనులు చేస్తున్నారని, మండుటెండలో పనిచేసిన కూలీలకు రోజువారి కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు. దాదాపు 270రూ.లు మాత్రమే కూలీవేతనం అందుతుందని, వేసవికాలం కావడం వలన భూమి గడ్డపార, పారలకు తెగకపోవడంతో ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం కూలి పడటం లేదని అన్నారు. ఉపాధి కూలీలు ఇంటికి వెళ్లేసరికి మిట్ట మధ్యాహ్నం అవుతుందని, వీరు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.పాలకులు ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి కొలతలతో సంబంధం లేకుండా కనీస రోజువారి వేతనం 600 రూపాయలు ఇచ్చి పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో ఉపాధి కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## డీజేఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా

**సూర్య, మంథని**



ప్రభుత్వం హామీ ఇచ్చిన జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డెమక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డీజేఎఫ్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా, రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మోట పలుకుల వెంకట్ మాట్లాడుతూ జర్నలిస్టుల పైన పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు.వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ప్రయోజనాలు చేకూర్చాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని, ప్రైవేటు స్కూళ్లలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాలని, జర్నలిస్టుల పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.డీజేఎఫ్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మోట పలుకుల వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి కుమార్, నాయకులు పిల్లి రాజమౌళి, కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కన్నూరి రాజు, బోయిని ప్రసాద్, సహాయ కార్యదర్శి మహంకాళి సంపత్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కళ్లపెల్లి కుమార్, జాతీయ కార్యదర్శి సభితం లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు పోలు దాసరి రజిత, ఒద్దాల లత, మంథని లక్ష్మణ్, సిలువేరి మహేందర్, శంకర్‌లతో అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రతిభతోనే విద్యార్థులకు అవకాశాలు

## - ఏసిపి శ్రీనివాస్ జీ



**సూర్య, హుజురాబాద్ రూరల్:**
విద్యార్థులు తాము ఏ కోర్సు చదివినప్పటికి అందులో ప్రతిభ కనబరచాలని, దానితోనే మంచి అవకాశాలు లభిస్తాయని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థి ఉత్సవం " విబ్జిఆర్ - 2025 " ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల అభిలాషను గుర్తించి మంచి నైపుణ్యాన్ని పొంది ఉద్యోగ అవకాశాలు సాధించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది డిగ్రీ కోర్సు అని అన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న బ్రాంచ్ లో అత్యున్నత ప్రతిభ కనబరచాలని, అలాగే నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. విద్యార్థులు డ్రగ్స్, మద్యపానం, ధూమపానం, బెట్టింగ్స్, రైడింగ్స్, సైబర్ నేరాలు వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డిగ్రీలో మూడు సంవత్సరాలు కష్టపడితే భవిష్యత్తు అందంగా తీర్చిదిద్దుకుంటారని, లేకుంటే భవిష్యత్తు అంధకారం అయ్యే అవకాశం ఉందని అన్నారు. సిఐ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదగాలంటే క్రమశిక్షణ ముఖ్యమని, ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని అన్నారు. అకాడమిక్ అడ్వైజర్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ షమిత మాట్లాడుతూ డిగ్రీ చదివిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు, కార్పోరేట్ రంగాల్లో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ సాధించవచ్చని అన్నారు. సింగాపూర్ విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో రాబోయే కాలంలో సివిల్స్ శిక్షణ కూడా ఇస్తామని, దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ కళాశాలలో లేని సౌకర్యాలు విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉన్నాయని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసే కార్యక్రమాలు ప్రతినిత్యం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో డిగ్రీ విద్య ఉండాలనే లక్ష్యంతో సేవా భావంతో విఎస్ఆర్ డిగ్రీ కళాశాలను 20 ఏళ్లుగా తమ స్వగ్రామం సింగాపూర్ లో నిర్వహిస్తున్నామని వివరించారు. తన కళాశాల 20 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని, విద్యార్థులు అత్యున్నత స్థానాల్లో స్థిరపడడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమకుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతగిరిలో వడగాళ్ళ వాన

**- నెల రాలిన వరి పంటలు - ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు.పంట నష్టాలను పరిశీలించిన అధికారులు**

**సూర్య, ఇల్లంతకుంట.**
బుధవారం రాత్రి కురిసిన వడగాళ్లతో కూడిన వర్షం తో మండలం లోని అనంతగిరి గ్రామంలో వరి పంటలు నేల రాలి రైతులకు కన్నీరు మిగిల్చింది. ఆరు గాలం కష్టం చేసి సాగు నీరు అందక, అరు తడి నీరు తో పంటలు చేతికొచ్చే సమయంలో వడగళ్ళ తో దాదాపు గా 100 ఎకరాలకు పైగానే రైతులు నష్ట పోయారు.ప్రభుత్వం నష్ట పోయిన వారందరిని ఆదుకోవాలని కోరారు.సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ యంత్రాంగ%శీ% నేల పాలైన పలువురి రైతుల పంటలను పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి సర్వే చేపట్టేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారి ఆదేశానుసారం తో సర్వే చెప్పాడుతామని తెలిపారు.



### రైతులు అధైర్యపడవద్దు

**- ఏఎంసి చైర్ పర్సన్. ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి**

బుధవారం రాత్రి కురిసిన వడగళ్ళ తో పంటలను నష్ట పోయిన రైతులు అధైర్య పడవద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి భరోసా కల్పించారు. గురువారం అనంతగిరి లో నష్ట





పోయిన పంటల

పొలాలను పరిశీలించారు. మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నష్టాలను అధికారులతో ప్రతి రైతు పంటలను సర్వే కార్యక్రమాన్ని చేపట్టి, పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏ ఎం సి డైరెక్టర్లు రజనీకాంత్, నాయకులు గోపాల్, అంతగిరి,పలువురు గ్రామస్థులు వున్నారు.

# రాజ్యాంగ నేత అంబేద్కర్ ఆశయాలను విస్మరించవద్దు జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల రూరల్**
కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అయిలాపూర్ మరియు ధర్మారం గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ%శీ% లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ ప్రజల తో కలిసి ప్రతిజ్ఞ చేసి అక్కడి నుండి గ్రామ వీధుల్లో పాదయాత్ర చేసి అయిలాపూర్ గ్రామం నుండి ధర్మారం గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి స్వాతంత్రం కోసం పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ చరిత్రను నవతరాలకు గుర్తు చేయడానికి జై బాపు కార్యక్రమం చేపట్టిందని, అదేవిధంగా రాజ్యాంగ




నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను కూడా ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం విస్మరిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు దోడ రంజిత్ రెడ్డి , పాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు నగునూరి గంగాధర్, ఏలేటి పుల్లారెడ్డి, గడ్డం హన్మక్క, ఏనుగుందుల పద్మ, చింతకుంట సంజీవ్ రెడ్డి, దోడ బాపురెడ్డి, శుభాష్ రెడ్డి, కరిపెల్లి అజయ్ రెడ్డి, ముక్కెర రాజేష్, మారంపెల్లి శంకర్, లింగంపెల్లి రాజం, మారంపెల్లి ముత్తయ్య, మారంపెల్లి అంజయ్య, మారంపెల్లి రాములు, కుంటాల ముత్తయ్య, లింగంపెల్లి అంజయ్య, మంచోడు రాజేందర్, వేల్పుల రాజు, వేల్పుల రణధీర్, రసూల్, ఎలైజర్, కుర్మ తిరుపతి పల్లపు అశోక్, తోట్ల మహేష్, అదీబ్, శివ, మధు, ముకేశ్, ఉపేందర్, అశోక్, ఆరిఫ్, కోరుట్ల మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు ,కాంగ్రెస్ కార్యకర్తలు ,మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 10 గొర్రెల మృతి

**సూర్య,రాయికల్**
రాయికల్ పట్టణంలోని గోనె నరసయ్యకు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 10 గొర్రెలు మృతి చెందాయి.వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని సంబంధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.బాధిత గొర్రెల యజమానినీ ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని యాదవ సంఘం నాయకులు కోరారు.





# కేజ్ కల్చర్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్

**- నిర్వహణపై పలు సూచనల అందజేత**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మధ్య మానేర్ రిజర్వాయర్ జలాశయ పరిధిలో గల చీరవంచలో ఫిషిన్ ఫార్మ్ ఇండియా వారి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన కేజ్ కల్చర్ ను యూనిట్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం తనిఖీ చేశారు. రిజర్వాయర్ లో వృత్తాకార, పది 10 మీటర్ల డయా సర్క్యులర్ బోనులు, ఎనిమిది 5%ఇ%5 మీటర్ల సైజు గల కేజ్ కల్చర్ ను యూనిట్లను ఏర్పాటు చేసి, దానిలో దాదాపు 4.2 లక్షల విత్తనాలను నిల్వ చేశారు. ప్రస్తుత మీడ్ మానేర్ రిజర్వాయర్ నీటి మట్టం తగ్గుముఖం పడుతుందని, ఎక్కువ పంజారాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని, ప్రస్తుత నీటి మట్టం 8 టిఎంసిలు మాత్రమే ఉన్నందున వేసవి కాలం, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మరిన్ని హెచ్చుతగ్గులు సంభవించే అవకాశం ఉన్నదని, ఫిషిన్ ఫాం ప్రైవేట్ లిమిటెడ్ వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మిడ్ మానేర్ రిజర్వాయర్ లో నీరు ఎక్కువ కాలం, అధిక లోతు ఉండి ఇతర జలచరాల భద్రతకు భంగం కాకుండా ఉండే అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసుకొని కేజ్ కల్చర్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రానికి దారి లేక అవస్థలు..

**- 108,అత్యవసర వాహనాలు వెళ్ళేదేలా...?**

**- ఏళ్లుగా సమస్యకు పరిష్కారం చూపని అధికారులు**



**సూర్య గంభీరావుపేట**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడానికి దారి లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయంలో 108 ఇతర వాహనాలు లోపలికి వెళ్లడానికి రైతులకు నీరు వెళ్లే పంట కాలువ అడ్డంగా ఉంది. ఆరోగ్య కేంద్రానికి వెళ్లడానికి ఏళ్లుగా దారి లేక అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి లోపలికి వెళ్లడానికి దారికి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల రథోత్సవం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోల్వాయి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం లో స్వామివారి బ్రహ్మోత్సవాలలో బాగంగా స్వామివారి రథోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా స్వామివారి రథం ను రంగురంగుల పూలతో అలంకరించి డప్పు చప్పుళ్ల నడుమ కోలహాల మధ్య హనుమాన్ దీక్షపరుల అందమైన నృత్యాలతో రథోత్సవం వేడుకలను ఆలయ అర్చకులు లవకుమారాచార్యులు ,కుశకుమార ఆచార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవంలో ప్రధాన ఆకర్షణగా హనుమాన్ దీక్షపరుల నృత్యం జాతరకు విచ్చేసిన భక్తులకు కనులవిందు కలిగించాయి. జాతరకు విచ్చేసినటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ బేర అశోక్ ,సత్తన్న కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో ఏర్పాటులను పర్యవేక్షించారు. గ్రామంలోని అక్షర హై స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు మజ్జిగ వితరణ ఉచిత మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.బీర్పూర్ పోలీసుల ఆధ్వర్యంలో శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అంగరంగ వైభవంగా జరిగిన రథోత్సవం కార్యక్రమంలో మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో రక్తహీనత,పరిశుభ్రతలపై అవగాహన

**సూర్య,రాయికల**



జగిత్యాల ఐసిడిఎస్ సిడిపిఓ మమత ఆధ్వర్యంలో రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామం లో ప్రాథమిక పాఠశాల యందు పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహించారు.సిడిపిఓ మమత మాట్లాడుతూ గర్భవతులకు,బాలింతలకు, పిల్లలకు ఎనీమియా గూర్చి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క గర్భవతికి నార్మల్ గా 12 గ్రాముల రక్తము ఉండాలని,గర్భం దాల్చిన ప్రతి స్త్రీకి రక్తం తక్కువ ఉన్నచో పుట్టబోయే బిడ్డకు బరువు తక్కువ పుట్టడం రక్తహీనతతో ఉండడం చాలా రకాలైన అనారోగ్యకరంగా ఉంటుందనీ, ప్రతి గర్భిణీ తక్కువ మోతాదులో ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు.ఆకు కూరలు ఎక్కువ మోతాదులో పప్పులు,మొలకెత్తిన ధాన్యాలు,బెల్లం నువ్వులు,పల్లీలు సీజనల్ లో దొరికే ప్రతి ఒక్క పండ్లను ఎక్కువ శాతం,మాంసము తక్కువ మోతాదులో తీసుకోవాలని,చేపలు,గుడ్లు ఎక్కువ మోతాదులో తినాలనీ తెలిపారు.మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని,చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా వాటికి డబ్బాలను పెట్టుకొని మూతలు పెట్టి జాగ్రత్తగా ఉండాలని,అలా లేనిచో దోమలు ఈగలు వాటి వలన మలేరియా డెంగ్యూ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ఆహారం తినేముందు చేతులు శుభ్రంగా కడగడం అలవాటు చేసుకోవాలని,ఆర్ బి ఎస్ కె ఆరోగ్య బృందం వారి ఆధ్వర్యంలో 120 మంది పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహించినారు మరియు ఇందులో కంటి శుక్లాం కంటి ఉచ్ఛర్గం మొదలైన కంటి పరీక్షలు మరియు అవసరమైన పిల్లలను తదుపరి చికిత్సల కోసం ఉన్నత ఆరోగ్య కేంద్రానికి తరలించారు.రెండు సంవత్సరాల లోపు పిల్లలను ప్రతినెల బరువులు పొడవులు చేయించుకుని వారి ఎదుగుదల ఉన్న విధానాన్ని తల్లిదండ్రులు గమనించుకుంటూ అంగన్వాడి టీచర్ ద్వారా గృహ సందర్శనలో సలహాలు సంప్రదింపులు ఇస్తున్నారు ఇందులో భాగంగా గర్భిణీకి సీమంతం ఏడు నెలల పిల్లలకి అన్నప్రాసన నిర్వహించడం జరిగింది. ఆర్ బి ఎస్ కె బృందం డాక్టర్ నరేందర్, డాక్టర్ రేవతి, ఫార్మాసిటీ గౌతమి,సిడిపిఓ మమత సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం జలజ,అంగన్వాడీ టీచర్లు జమున,రమాదేవి,నిశిత,ఆశాలు లత,మమత, లావణ్య,ఆయాలు లక్ష్మీ, పల్లవి, లక్ష్మి గర్భిణీలు బాలింతలు ,తల్లులు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్ యాదవ్

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గురువారం శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూషణవేణి శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యక్షులుగా నేతుల సోమయ్య యాదవ్,కోశాధికారిగా పంచతి గంగాధర్ యాదవ్, కార్యదర్శిగా మామిడి గంగాధర్ యాదవ్, సలహాదారులు నేతుల రాజేందర్ యాదవ్, కొక్కెర చంద్రశేఖర్ యాదవ్,సహాయ కార్యదర్శి భూషణ్ వేణి రాజశేఖర్ యాదవ్,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యాదవులంతా కలిసిమెలిసి ఉండాలని,సంఘం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి.

**- ఎంపీడీవో చౌడారం గంగాధర్.**

**సూర్య సారంగాపూర్**

ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీలలో చేపడుతున్న మొక్కల సంరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సారంగాపూర్ ఎంపీడీ వో చౌడరపు గంగాధర్ అన్నారు.గురువారం మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఉపాధి హామీ నర్సరీలను పరిశీలించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. పిల్లలకు చేతులు శుభ్రపరుచుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లకు పిల్లల తల్లులకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నరేష్, కారోబార్ గంగాధర్, అంగన్వాడీ టీచర్స్ ఉన్నారు.

## ధర్మపురిలో ప్రభుత్వ విప్ అడ్లూరి పర్యటన

**- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన విప్**

**- చిల్డ్రన్స్ పార్క్, బస్తీ దవఖాన పరిశీలన**

**సూర్య ధర్మపురి:**



ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి పట్టణంలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ధర్మపురి మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన వాటర్ ట్యాంకర్లను ప్రారంభించి కమలాపూర్ ఇందిరమ్మ కాలనిలో నిర్మాణంలో ఉన్న బస్తీ దవాఖాన, చిల్డ్రన్ పార్కులను పరిశీలించారు. అమృత్ నల్ల పైప్ లైన్ పనులను ప్రారంభించి జరుగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ. తలాపున గోదావరి ఉన్న ధర్మపురి మున్సిపాలి టీలో మంచినీటి సరఫరాకు గత ప్రభుత్వ హయాంలో ఎక్కడో ఉన్న డబ్బా నుండి పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని అన్నారు. కానీ తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే జిల్లా కలెక్టర్, అధికారులతో ధర్మపురి మున్సిపల్ లో త్రాగునీటి శాశ్వత పరిష్కారం కోసం సమావేశమై చర్చించడం జరిగిందని తెలిపారు. డబ్బాలో మోటార్ల నిర్వహణ సరిగా లేక నీటి సరఫరా ఆగిపోతే మొదట ఇబ్బంది పడేది ధర్మపురి కాబట్టి దాని నిర్వహణకు కొత్త మోటార్ల కొనుగోలుకు కోటి రూపాయల ప్రపోజల్స్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు. మాజీ మంత్రి రత్నాకర్ రావు బోలి చెరువు వద్ద ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి ధర్మపురి ప్రాంతానికి నీటిని ఇచ్చే ఆలోచన చేసినప్పటికీ గత ప్రభుత్వ పాలకులు మిషన్ భగీరథ పథకం పేరుతో దాన్ని పక్కకు పెట్టడం జరిగిందని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోనే త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, రఫియుద్దీన్, సీపతి సత్యనారాయణ, సుముఖ్, స్తంభంకాడి గణేష్, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లును రద్దు ధర్నా విజయవంతం చేయాలి

**- మర్కజీ ఇంతేజామీ మిల్లాతే ఇస్లామియా కమిటీ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా**

**సూర్య మెట్పల్లి:-**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని మెట్ పల్లి మర్కజీ ఇంతేజామీ మిల్లాతే ఇస్లామియా కమిటీ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేక రుల సమావేశంలో మాట్లాడారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యం లో రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర మధ్యాహ్నం రెండు గంటలకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదరులు, అనుబంధ సంఘ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.దేవుడికి అంకితం చేస్తూ ముస్లిం దాతలు ఇచ్చిన భూములు వక్ఫ్‌బోర్డు పరిధిలో అనాదిగా ఉన్నాయన్నారు. ఈ ఆస్తులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై ద్వేషంతో బడాబాబులకు అంటగట్టడానికి చట్టంలో మార్పులు తీసుకొని వచ్చిందన్నారు. పేదలకు చెందాల్సిన భూములను లాక్కోవడం ద్వారా ముస్లింలను ఆర్థికంగా బలహీనులను చేసి రాజకీయంగా, సామాజికంగా ఎదగకుండా చేయాలన్నది బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీల ఆస్తులకు రక్షణగా ప్రత్యేక వక్ఫ్ చట్టాన్ని రాజ్యాంగం అమలు చేసిందని, మోదీ ప్రభుత్వం ముస్లింలను అణగదొక్కేందుకు ఈ చట్టాలను సవరణలు చేయాలని చూస్తున్నదని, దీనిని ఉపసంహరించ కోవాలని డిమాండ్ చేశారు. కాగా అధిక సంఖ్యలో ధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు సల్మాన్ ఖాన్, షేక్ షాహిద్ హుస్సేన్, సయ్యద్ సిరాజుద్దీన్, మహమ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు

## రజతోత్సవ సభను విజయ వంతం చేయాలి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల తాట్లవాయి బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ ముఖ్య అతిధిగా పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్,మండల,పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 27 న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వినోద్, నాయకులు రాంచందర్ రావు,గంగాధర్ యాదవ్, మహేష్,అంజిత్,తిరుపతి,లక్ష్మణ్ రావు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**సూర్య జగిత్యాల**



భారత రాష్ట్ర సమితి ఏప్రిల్ 27 న వరంగల్లో జరగబోయే భారీ రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ పర్యవేక్షించారు. గురువారం ఆయన బి.ఆర్.ఎస్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి భారీ బహిరంగ సభ జరుగు ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఘనంగా భారతీయ శిక్షణ మండల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారతీయ శిక్షణ మండల్ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. విద్య ద్వారా దేశంలో పునరుజ్జీవనం కై దోహదపడటమే సంస్థ లక్ష్యమని, దేశంలో సుమారు 28 రాష్ట్రాలలో 700 జిల్లాల్లో సంస్థ కార్యకలాపాలు విస్తరించి ఉన్నాయని విద్యా విధానంలో సమూల మార్పులకై కృషి చేస్తున్నామని సంస్థ తెలంగాణ ప్రాంత పూర్తిస్థాయి పర్యవేక్షకులు దేవరాజు నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ విభాగము పర్యవేక్షకులు డాక్టర్ మంతెన సతీష్ సంస్థ కార్యకలాపాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా ప్రొఫెసర్ డాక్టర్ సాయి మధుకర్ ప్రసంగిస్తూ త్వరలో భారతదేశం విశ్వ గురువుగా అవతరిస్తుందని, విద్యావ్యవస్థలో పలు మార్పులు చేయాలని బ్రిటిష్ విద్యా విధానాన్ని నేటికీ అనుసరించడం దేశానికి ఒక శాపం అని పేర్కొన్నారు. ప్రాచీన కాలంలోనే అత్యున్నత విశ్వవిద్యాలయాలు కలిగి భారతదేశ విద్యలోనే ప్రపంచ ఖ్యాతిని గడించిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్ మాట్లాడుతూ విద్య యొక్క అంతిమ లక్ష్యం జ్ఞాన సముపార్జన అని ,కానీ నేటి యువత ఉద్యోగ సాధనకే ప్రాముఖ్యత ఇస్తూ సరైన దిశలో జ్ఞాన సముపార్జను చేయడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**సూర్య మెట్పల్లి:-**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్, రామలచ్చక్క పేట, మెట్ల చిట్టాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి ప్రారంభించారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వరి ధాన్యం అమ్మలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, ఏ.ఓ దీపిక, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంగు గంగాధర్,అందే భవిత రాణి,మెట్లచిట్టపూర్ ప్యాక్స్ చైర్మన్ నవీన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం,ఆరోగ్యం-పౌష్టికహారం పై అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహిళలు తమ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలని, అప్పుడే వారి కుటుంబం, పిల్లలు ఆరోగ్యంగా ఎలా ఉంచాలో తెలిసే అవకాశం ఉంటుందని, ముఖ్య%శీ%గా ఐకేపీ గ్రామ సంఘాల సభ్యులు, వి.ఓ.ఏ. లు మహిళలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జరిగే పోషణ అభ్యన్ కార్యక్రమాల్లో అంగన్ వాడి శాఖ వారితో కలిసి పాల్గొనాలని జిల్లా డిపియంలు మార్కెటింగ్ జేడీ. మల్లేశం, ఫైనాన్స్ డిపియం విజయభారతి అన్నారు.గురువారం జగిత్యాల ఐకేపీ కార్యాలయం లో వి. ఓ. ఏ. సమీక్ష సమావేశం లో వారు మాట్లాడుతు ఈ యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని, త్రాగునీరు, నీడ, అందుబాటులో మందులు, కావాల్సిన ఇన్ఫ్రా ఉంచాలని, కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. అలాగే గత ఆర్థిక సంవత్సరం కి సంబందించి గ్రామ, మండల సమాఖ్య ల ఆడిట్ చేయించాలని అన్నారు. ఇట్టి సమావేశం లో ఎపియం వి. గంగాధర్, సి. సి. లు బి. రవీందర్, బి. మరియా, జి. శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు. సత్తవ్వ, కోశాధికారి శ్రీలత,మాజీ కార్యదర్శి భారతి ల్, అన్ని గ్రామాల వివోఏలు హాజరైనారు.

# పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ బహూకరణ

## - 2003-04 పదవ తరగతి విద్యార్థుల ఔదర్యం

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంకు చెందిన 2003,04 పదవ తరగతికి చెందిన పత్తెం సంతోష్ తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతని జ్ఞాపకార్థముతో మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ గురువారం రోజున పాఠశాలకు బహూకరించి శభాష్ అనిపించుకున్నారు. నిన్న మొన్నటి వరకు తమతో కలిసి ఉన్న సంతోష్ తమ మధ్యలో లేకపోవడంతో తన జ్ఞాపకార్థం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సహాయం చేయాలని స్నేహితులంతా నిర్ణయించుకొని దాదాపు 20వేల రూపాయల విలువ చేసే వాటర్ ప్యూరిఫైయర్ తోపాటు వాటర్ సప్లై,పవర్ సప్లై అందేలా ఏర్పాటుచేసి సంతోష్ తల్లి భారతవ్వ చేతుల మీదుగా



పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోనె శివరాం,గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ సమక్షంలో వాటర్ ప్యూరిఫైయర్ ను ప్రారంభించారు. తన కుమారుడి జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేసిన స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుని జ్ఞాపకార్థం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయ విషయమని,పిల్లల దాహార్తి తీర్చడం అనేది సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. వాటర్ ప్యూరిఫైయర్ ను అంద చేసిన పూర్వ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివరాం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుటుంబ సభ్యులు స్వప్న,విష్ణు తేజ,పూర్వ విద్యార్థులు సుంకరి శ్రీనివాస్,శ్రీమూర్తి శ్రీనివాస్,పత్తెం రమేష్(పీఆర్వీ న్యూస్), మేడబోయిన రాజు, గైని శ్రీనివాస్, చిలుమోజు శ్రీకాంత్, బత్తిని రవిందర్, బేడిగం రమేష్, పెసరి శ్రీనివాస్, శ్రీమూర్తి చిన్న శ్రీనివాస్, జీల రమేష్, జీల రాజు, గైని శ్రీకాంత్, దారబోయిన మహికాంత్, శ్రీమూర్తి పెద్ద శ్రీనివాస్,బొల్లి రమేష్,శనిగరం విజయ్, గంధం శ్రీధర్, శనిగరం రాజు,నాగరాణి,కనకలక్ష్మి, ప్రణిత,స్వప్న,రేణుక, సునీత,స్రవంతి,లత,ప్రవళిక, శ్రీలత,మిగతా విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందు సేన ఆద్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం..

**సూర్య మెట్‌పల్లి:-**



హిందు సేన పాతబస్తీ యూత్ ఆద్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కంతి మోహన్ రెడ్డిని గురువారం ఘనంగా సన్మానించారు. మోహన్ రెడ్డి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ గౌరవ అధ్యక్షులు బండారి శ్రీకాంత్, తునికి ఆనంద్, తిప్పరపు లక్ష్మణ్, యామ రఘు,రాంపెల్లి శ్యామ్, నాంపల్లి అరుణ్,వన్నెల శశీ, ద్యావనపల్లి కార్తీక్, మ్యాన సతీష్,సోమా సురేష్,మార్గం సాయి, జిందం సాయి, మంచికట్ల రమేష్ పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపాలిటీలో అక్రమ ఉద్యోగుల నియామకం జరిగిందని కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ సెక్షన్ లో వాటర్ సప్లయ్ విభాగంలో అక్రమ ఉద్యోగుల నియామకం జరిగిందని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ గురువారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదు పత్రాన్ని పరిపాలనాధికారి హకీం కు అందజేశారు. గత సంవత్సరం మార్చి 6 న హై లెవల్, లో లెవల్ క్రింద 26 మంది, 25 మంది నియామకం కింద ఎజెండాలో పొందు పర్చి సాదారణ సమావేశంలో తీర్మాణం తీసుకోవటం జరిగింది. మార్చి నాటికి వాటర్ సప్లయిలో హై లెవర్ లో 24 మంది, లో లెవల్లో 23 మంది మాత్రమే పని చేస్తున్నారు. అంటే ఉండాల్సిన సిబ్బంది 51మంది కాని ఉన్నది మాత్రం 47 మంది ఇంకా 4గురు సిబ్బంది అవసరం ఉందని కౌన్సిల్ దృష్టికి తీసుకురాకుండా గోప్యంగా ఉంచిన అధికారులు నలుగురు ఉద్యోగులను ఒక్కొక్కరి వద్ద రూ 2 లక్షలు తీసుకుని పోస్టింగ్ ఇచ్చారని ఫిర్యాదులో ఆరోపంచారు. ఈ పై విషయం పైన పూర్తి స్థాయి విచారణ జరిపించి వెంటనే పద్ధతి ప్రకారం మెప్మా ద్వారా పేపర్ ప్రకటన చేయించి జిల్లా కమిటీ ఆద్వర్యంలో నియామకాలు చేయాలని మనవి చేశారు.

## కాశిబాగ్ హనుమాన్ దేవాలయ అధ్యక్షుడికి సన్మానం..

**సూర్య మెట్‌పల్లి:-**

పట్టణంలోని కశిబాగ్ హనుమాన్ దేవాలయ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన యామ రంజిత్ ను హిందు సేన పాతబస్తీ యూత్ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ గౌరవ అధ్యక్షులు బండారి శ్రీకాంత్, తునికి ఆనంద్, తిప్పరపు లక్ష్మణ్, యామ రఘు,రాంపెల్లి శ్యామ్, నాంపల్లి అరుణ్,వన్నెల శశీ, ద్యావనపల్లి కార్తీక్, మ్యాన సతీష్,సోమా సురేష్,మార్గం సాయి, జిందం సాయి, మంచికట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ పాఠశాలలను సందర్శించిన, ఎంఈఓ

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల మండలంలోని ప్రాథమికొన్నత పాఠశాలలు ట్విన్నింగ్ అఫ్ స్కూల్స్ లో భాగంగా మండలంలోని వివిధ కాంప్లెక్స్ పాఠశాలలు జిల్లా పరిషత్ బాలికలు కోరుట్ల, జిల్లా పరిషత్ మోహనరావుపేట, ప్రభుత్వ పాఠశాల కోరుట్ల, లను సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థుల మధ్య పరస్పర అవగాహనా, సోదర భావం మరియు ఉన్నత పాఠశాలలో వనరులు, ఐఎఫ్ పీ ప్యానెల్స్, ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ లను చూసి సంతృప్తి ని వ్యక్తం చేశారు, ఇందు వెంట మండల విద్యాధికారి గంగుల నరేశం, కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. ఆనందరావు,నల్ల భూమయ్య, ఇంచార్జి ప్రధానో పాధ్యాయురాలు బి. సుమలత, ప్రధానోపాధ్యాయులు నాగుల నరహరి, ఫార్జానాబేగం, పోగుల అంజయ్య, ఉదయరూప, వాజీద్, అజం సి. ఆర్పీలు పి. గంగాధర్,%ూ%. దేవేందర్, %ూ%. జ్యోతి, %×%. మన్విత లు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ద్వే యం

### - మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి

**సూర్య మల్యాల:**



పేదల సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి అన్నారు గురువారం మల్యాల మండలం కొండగట్టులో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యాన్ని నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మల్లేశ్వరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి ముత్యం పేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి మ్యాక లక్ష్మణ కోలకాని మారుతి పొన్నం సాయి గౌడ్ గుర్రం మల్లేశం పులి అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పిడుగుపాటుకు దున్నపోతు మృతి

**సూర్య గన్నేరువరం**



మండలంలోని గును కొండాపూర్‌లో బుధవారం రాత్రి కురిసిన వర్షంలో పిడుగుపాటుకు గ్రామానికి చెందిన నేలపట్ల రాజయ్యకు చెందిన దున్న పోతు మృతి చెందింది. తన పొలం వద్ద కట్టేసిన దున్నపోతు పిడుగుపాటుకు మృతి చెందడంతో సుమారు 30 వేల నష్టం వాటిలిందని ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని రాజయ్య వేడుకుంటున్నాడు.

## రాష్ట్రస్థాయి పోటీలకు బాక్సర్ల ఎంపిక

**సూర్య కరీంనగర్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అండర్ 19 ను మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ లో జరిగినవి . 20 మంది బాక్సర్లు పోటీలకు హాజరైనారు ఇందులో ప్రతిభ చూపిన ఆదిల్ సమీర్ ,సరూప్ ,సంజీవ ,విజయ్ కుమార్ ,మణిదీప్ బాక్సర్లు అండర్ 19 మెన్ అండ్ ఉమెన్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనారు . ఇందులో ఉమ్మడి కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి కొత్తకొండ సంపత్ కుమార్ కరీంనగర్ జిల్లా బాధ్యులు జి మురళి, కోచ్లు వికాస్, శ్రీకాంత్ రాజేందర్, పిడి కుమార్, సీనియర్ బాక్సింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## బీసీ ల ఆరాధ్య దైవం జ్యోతి రావు పూలే జయంతిని జయప్రదం చేయండి

**సూర్య కొత్తపల్లి.......**

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతుడు జ్యోతిరావు పూలే అని అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జ్యోతిరావు పూలే జయంతిని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ప్రజలక ుం,యువకులకు విద్యార్థులకు పిలుపునిచ్చారు. బీసీల కోసం ఎంతోగానో దేశంలో కృషి చేసిన గొప్ప సామాజికవేత్త పూలే అని కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని తెలిపారు.

## విగ్రహ పున ప్రతిష్టలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపురం మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహ పున ప్రతిష్ట, వినాయక నాగశేష నవగ్రహాలు ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గురువారం క్షీరాదివాస హోమం కలశ స్థాపన, పల పుష్పాదివాసం ప్రతిష్ట మూర్తులకు పంచాభిషేకం పలు పూజా కార్యక్రమాలో ముఖ్యఅతిథిగా తిమ్మాపూర్ కాంగ్రెస్ మండల నాయకులు మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు ఆలయ అర్చకులు వేదమంత్రోచనాలతో శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ ఆలయ ధర్మకర్త మండలి మున్నూరు గోవిందరావు గా%శీ%డ్ల అంజయ్య గడ్డం శ్రీనివాస్ రెడ్డి రావుల మల్లేశం రావుల శ్రీనివాస్ గౌడ్ ఇజ్జగిరి శ్రీనివాస్ పరుణంది జలపతి కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ కొలిపాక స్వామి రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్ సుధాగొని పరుశరాములు గౌడ్ నాంపల్లి ఆంజనేయులు బుర్ర వెంకటేష్ గౌడ్ సుధగొని శ్రీనివాస్ గౌడ్ పోతుగంటి రమేష్ సాగర్ నిస్సార్ సందీప్ మహిళలు భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనారు.



## పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.. సూపర్వైజర్ ప్రతిభ..

**సూర్య మెట్‌పల్లి:-**



తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని రక్తహీనత ఏర్పడకుండా బలమైన ఆహారాలు అందించాలని అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ అన్నారు. గురువారం పోషణ్ అభియాన్ లో భాగంగా పట్టణంలోని కాశీబాగ్ అంగన్వాడీ కేంద్రంలో రక్త హీనతపై గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు కూడా పోషకాహారాలు తీసుకోవడం ద్వారా రక్త హీనత ను నివారించవచ్చు అన్నారు. పిల్లలు చేతులు శుభ్రంగా కడుక్కొని ఆహారాన్ని తీసుకునే విధంగా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అనురాధ, సంగీత, ఆయా స్వరూప, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## బతికపల్లిలో ప్రపంచ హోమియోపతి దినోత్సవం

**సూర్య పెగడపల్లి**



మండలంలోని బతక పల్లి గ్రామంలో ఆయుష్మాన్ భారత్ ఆధ్వర్యంలో హోమియోపతి ఆసుపత్రిలో గురువారం ప్రపంచ హోమియోపతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సేమ్యుల్ హనీమాన్ హోమియోథెరపీ వ్యవస్థాపకుడు 270 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న ఒక వైద్య పద్ధతని, హోమియోపతి వైద్యం వల్ల వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వినయ కుమారి, శివకుమార్, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎమ్, సంధ్య, ఆశా వర్కర్లు లత, మల్లేశ్వరి అనూష, తదితరులు పాల్గొన్నారు.